



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 07-10-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 46 సంచిక : 22 పేజీలు : 09 వెల : 1 రూపాయి


## రాష్ట్రానికి వచ్చే ఆదాయాలు గాడిలో ఉన్నాయి

- రిజిస్ట్రేషన్ ఆదాయాలపై ఉన్నత స్థాయి కమిటిని ఏర్పాటు చేయాలి
- మొత్తం ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 43 శాతం పెరుగుదల ఉంటుంది
- పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- ఆదాయాలను సమకూరుస్తున్న శాఖలపై సీఎం జగన్ సమీక్ష



సెప్టెంబరు 2022 వరకూ లక్ష్యం రూ.27,445 కోట్లు కాగా, రూ. 25,928 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. 94.47శాతం లక్ష్యం చేరుకున్నామని చెప్పారు. ఈ కాలంలో దేశ జీఎస్టీ వసూళ్ల సగటు 27.8 శాతం కాగా, ఏపీలో 28.79శాతంగా ఉందని పేర్కొన్నారు. లీకేజీలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ట్యాక్స్ ఇన్ఫర్మేషన్, ఇన్వెస్టిమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి పరిచామన్నారు. హెచ్ఓడీ కార్యాలయంలో డేటా అనలిటిక్స్ సెంటర్ ఏర్పాటు చేశామని, దీనికి సంబంధించిన సిబ్బందిని కూడా నియమించామని తెలిపారు.

అమరావతి : (విజయభాను న్యూస్) : ఆదాయాలను సమకూరుస్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో రాష్ట్రానికి వచ్చే ఆదాయాలు గాడిలో ఉన్నాయని అధికారులు వివరించారు. ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో ఆదాయాల ప్రగతి ఆశాజనకంగా ఉందన్నారు. జీఎస్టీ వసూళ్లు సహా.. ఇతర ఆదాయాలు నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. పారదర్శక విధానాలు, నిబంధనలు కచ్చితంగా అమలు చేయడం వల్ల ఆదాయాలు గాడిలో ఉన్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పన్ను చెల్లింపు దారులకు సులభతర, పారదర్శక విధానాలను అందుబాటులో ఉంచాలి. పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శక, సులభతర విధానాలపై కమిటీని ఏర్పాటు గ్రామాల్లో మహిళా పోలీసుల నుంచి తప్పనిసరిగా ప్రతిరోజూ నివేదికలు తీసుకోవాలి. బెల్టుషాపుల నిర్వహణ, అక్రమ మద్యం ఘటనలపై నిరంతరం నివేదికలు తెప్పించుకోవాలి. ఈ నివేదికలు ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలి. నాటుసారా తయారీ వృత్తిగా కొనసాగిస్తున్న వారి జీవితాలను మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను తరువాయి 2లో..

## 'గడప గడప'తోనే మెజార్టీ సీట్లు

- వికేంద్రీకరణతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- ఆకుపచ్చ 'దండయాత్ర'కు బుద్ధి చెప్పండి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రూపొందించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంత ఎక్కువగా నిర్వహిస్తే అన్ని ఎక్కువ సీట్లు వస్తాయని వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ కన్వీనర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి అన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ స్థానిక పిఎఫ్ ఆఫీస్ వద్ద నెలకొల్పిన పార్టీ కార్యాలయాన్ని సుబ్బారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వాన్ని వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిర్వహించాలని తద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గడప గడపకు వెళ్లడం వల్ల పార్టీ నాయకులు ప్రజలకు మరింత చేరువ అవుతారని ఆయన అన్నారు. వికేంద్రీకరణ ద్వారా మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి తరువాయి 2లో..

## వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు నిర్ణయించిన ధరలకే అమ్మాలి

నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గురువారం సాయంత్రం జిల్లాలో పలు పెట్రోల్ బంకులను, షాపింగ్ మాల్, సినిమా థియేటర్ లను తనిఖీ చేశారు. ముందుగా సిరిపురంలో గల పెట్రోల్ బంక్ ను తనిఖీ చేశారు. అక్కడ వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ ఉన్నది లేనిది తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పెద్ద వాల్టేర్ జంక్షన్లో ఉన్న పెట్రోల్ బంక్, జగదాంబ జంక్షన్ లో గల పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. అనంతరం డీ మార్ట్ షాపింగ్ మాల్ లో తరువాయి 2లో..

## తిరుమలలో భారీగా భక్తుల రద్దీ.. శ్రీవారి దర్శనానికి 30 గంటలు



తిరుమల, (విజయభాను న్యూస్) : తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. అక్టోబర్ 4 వరకు సాధారణంగా ఉన్న రద్దీ.. అక్టోబర్ 5 నుంచి క్రమంగా పెరిగింది. పెరటాసి మాసం, రెండో శనివారంతో పాటు వరుస సెలవులు రావడంతో రద్దీ పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. గురువారం ఉదయం వైకుంఠం క్యూ కాంపెక్స్-2, నారాయణగిరి ఉద్యానవనాల్లోని అన్ని షెడ్‌లు భక్తులతో నిండిపోయాయి. ఉదయం 11 గంటలకే క్యూలైన్లలో భక్తులు శిలా తోరణం వరకు చేరుకున్నారు. శ్రీవారి దర్శనానికి సుమారు 30 గంటల సమయం పడుతోంది. తిరుమలకు వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తితిదే అధికారులు కోరారు.

## ఈపీఎఫ్ ఖాతాలో వడ్డీ సొమ్ము కనిపించడం లేదా?



దిల్లీ : పీఎఫ్ మొత్తాలపై వడ్డీ ఎప్పుడూ సమస్యగానే ఉంటోంది. ఫలానా ఆర్థిక సంవత్సరానికి ఇంత వడ్డీ అని నిర్ణయించాక కూడా కొన్ని నెలలకు గానీ ఆ మొత్తం జమ కాని పరిస్థితి. తాజాగా చాలా మంది తమ ఈపీఎఫ్ స్టేట్‌మెంట్‌లో వడ్డీ మొత్తం కనిపించడం లేదంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టత ఇచ్చింది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ కారణంగా ఈ వడ్డీ మొత్తం స్టేట్‌మెంట్‌లో కనిపించడం లేదని పేర్కొంది. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈపీఎఫ్ఓ బోర్డు 8.5 శాతం వడ్డీ నిర్ణయించింది. ఆ మొత్తం గతేడాది డిసెంబర్‌లో జమ అయ్యింది. గత తరువాయి 2లో..

## రెండు రోజులపాటు ఏపీ వ్యాప్తంగా వర్షాలు

అమరావతి (విజయభాను న్యూస్) : రానున్న రెండు రోజుల పాటు ఏపీ వ్యాప్తంగా వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మంగళవారం ఏర్పడిన అల్పపీడనం తీవ్రత కొద్దిమేర తగ్గిందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. అయితే కోస్తాంధ్ర మీదుగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా రానున్న గంటలో విజయవాడ, విశాఖలో భారీవర్షం పడనున్నట్లు తెలిపింది. మూడు గంటలపాటు ఏకధాటిగా వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయని.. ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో చెరువులు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. దసరా రోజున కురిసిన వర్షంతో వివిధ ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక ప్రాంతాలు నీట మునిగాయి. వర్షాల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు రావడాన్ని స్వాగతిస్తాం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి (విజయభాను న్యూస్) : ఎన్నికల ముందు ఇచ్చే హామీలు పవిత్రంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 100కు వందశాతం అమలయ్యేలా ఉండాలన్నారు. మ్యానిఫెస్టో తయారీకి ముందే రాజకీయ పార్టీలు ఆచరణ సాధ్యం పరిశీలించాలని సూచించారు. తాము గతంలో చెప్పినవి 98శాతం పైగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అంతకుముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి చంద్రబాబు ప్రజలు నష్టపోయేలా చేశారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో తరువాయి 2లో..



# వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు నిర్ణయించిన ధరలకే అమ్మాలి






వివిధ వస్తువుల ఎమ్మార్పీ రేట్లు పరిశీలించారు, అక్కడ నుండి జగదాంబ సినిమా థియేటర్ లో స్టాల్స్ ను పరిశీలించి శీతల పానీయాలు, ఇతర తినుబండారాలు ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని అక్కడ వ్యాపారస్తులకు ఆదేశించారు.పూర్ణామార్కెట్ దగ్గర ఇంటింటికి రేషన్ పంపిణీ వాహనాన్ని తనిఖీ చేసి ప్రజలకు నాణ్యమైన భియ్యం తో పాటు రేషన్ సరుకులను పంపిణీ లో లోటుపాట్లు గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు నిర్ణయించిన ధరలకే అమ్మాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు నాణ్యమైన సరుకులను సరైన పరిమాణంలో నిర్ణయించిన ధరలకే

వ్యాపారస్తులు విక్రయించాలని, ఎక్కడైనా లోపాలు ఉంటే తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ సూర్యప్రకాశరావు, లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ రాజేష్ కుమార్, డిప్యూటీ కంట్రోలర్ జనార్దన్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ ఖాతాలో వడ్డీ సొమ్ము కనిపించడం లేదా?

ఆర్థిక సంవత్సరానికి (2021-22) సంబంధించి ఈపీఎఫ్ బోర్డు వడ్డీ రేటును 8.1 శాతంగా నిర్ణయించింది. దీనికి ఆర్థిక శాఖ జూన్‌లో ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలోనే ఈ మొత్తాలు జమ అవుతాయని ఈపీఎఫ్ చందాదారులు ఎదురుచూస్తున్నారు.

ఆర్థిక శాఖ ఆమోదం తెలిపి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ వడ్డీ జమ కాకపోవడంపై సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్ మోహన్‌దాస్ పాయ్ దీనిపై ట్వీట్ చేశారు. పీఎఫ్ వడ్డీ ఎక్కడ? అంటూ రాసిన ఆర్టికల్‌ను తన ట్వీట్‌కు జత చేసి పీఎంఓ, ప్రధాని, ఆర్థిక మంత్రిత్వ శాఖ, నిర్మలా సీతారామన్‌ను ట్విటర్ ఖాతాలకు ట్యాగ్ చేశారు. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించింది.

"వడ్డీ మొత్తాన్ని ఏ ఒక్క చందాదారుడూ కోల్పోరు. అందరి ఈపీఎఫ్ ఖాతాల్లో వడ్డీ జమ అవుతుంది. కాకపోతే సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ కారణంగా వడ్డీ మొత్తం స్టేట్‌మెంట్‌లో కనిపించకపోవచ్చు" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. రూ.2.5 లక్షల మించి పీఎఫ్ ఖాతాలో జమ చేస్తే ఆ అధిక మొత్తంపై లభించే వడ్డీకి పన్ను విధిస్తామని గతంలో కేంద్రం పేర్కొన్న సంగతి తెలిసిందే.

దానికి సంబంధించి సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ జరుగుతుండటంతో ఆలస్యం అవుతోందని తాజాగా వివరించింది. అలాగే, ఎవరైనా పీఎఫ్ సెటిల్‌మెంట్లు గానీ, విత్‌డ్రాలు గానీ ఉంటే.. వారికి వడ్డీ మొత్తం కలిపే జరుగుతుందని ఆర్థిక మంత్రిత్వశాఖ స్పష్టంచేసింది. తన ట్వీట్‌కు స్పందించినందుకు మోహన్‌దాస్‌పాయ్ ధన్యవాదాలు తెలిపారు.

ఈపీఎఫ్ ఖాతాలన్నీ ఎలక్ట్రానిక్‌గా మారిన తర్వాత కూడా వడ్డీ చెల్లింపులు ఎందుకు ప్రతి సంవత్సరం ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించారు.

# బొడ్డేపల్లి పేట వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ

### సమస్యలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేందుకు ప్రజల లోగిళ్లకు

### – ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస (విజయభాను న్యూస్) : సీఎం వైఎస్ జగన్ పరిపాలన జనం మెచ్చిన పాలన అని, జన సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.మూడేళ్ల జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ జనం ఆనందంగా ఉన్నారని అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని బొడ్డేపల్లి పేట వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ లబ్ధిపత్రాలను స్పీకర్ అందజేశారు. అనంతరం వార్డ్ కి చెందిన పలువురు ప్రజానీకంతో ముఖాముఖిగా మాట్లాడారు.గత మూడేళ్ల జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఎలా ఉంది అంటూ తెలుసుకునే ప్రయత్నం చేశారు.నవరత్న పథకాలు అమలు ద్వారా గ్రామీణ ప్రజల జీవనం లో కనీస ఆర్థిక తోడ్పాటు పొందుతున్న తీరును వివరించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాగా పని చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారని అన్నారు.ప్రభుత్వం ఆమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికీ రూ. లక్ష నుంచి రూ. రెండు లక్షల దాకా వివిధ పథకాల ద్వారా అందుతోందన్నారు. పిల్లల చదువుల విషయానికొస్తే వారు ఎంతవరకు చదువుకున్నా... మొత్తం ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తోందని స్పీకర్ అన్నారు. రైతులకు పంటలు సాగు చేసుకునేందుకు ఏడాదికి రూ.13 వేలు ఇస్తున్నారన్నారు.సాగుచేసి పంట నష్టపోయి ఉంటే పంటల బీమా ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు.గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడి నుంచే విత్తనాలు సరఫరా చేస్తున్నారన్నారు.. ఎమ్మెల్యేలను గ్రామాలకు పంపి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయో తెలుసుకోమని ముఖ్యమంత్రి గారు చెప్పారన్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో చిన్న చిన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు.. ఒక్కో సచివాలయానికి రూ. 20 లక్షల నిధులు ఇచ్చిన విషయం గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్కో నియోజకవర్గానికి రూ. 2 కోట్లు అదనంగా కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇవి కాకుండా పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ నిధులుతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో అంతర్గత సీసీరోడ్లు, డ్రైనేజ్ లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్ కుమార్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, వార్డ్ ఇంచార్జ్ మామిడి రమేష్ కుమార్ మామిడి ప్రభాకర్ దుంపల శ్యామలరావు దుంపల చిరంజీవి పొన్నాడ చిన్నారావు సాగు చిరంజీవి కోటేశ్వరరావు కుప్పిలి సత్యనారాయణ బొడ్డేపల్లి రాజు మెట్ట జోగారావు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

# కలెక్టర్లు నిశితంగా పరిశీలించాలి

శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల జారీలో కలెక్టర్లు నిశితంగా పరిశీలించిన పిదప తమకు ఆ వివరాలు సమర్పించాలని భూపరిపాలన ప్రధాన కార్యదర్శి మరియు ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జి.సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లను కోరారు. గురువారం రీసర్వే , జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల మంజూరు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే దాదాపు పూర్తవుతుందని, సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాల్లో భూహక్కుదారులకు జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల జారీకి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సమగ్ర సర్వే పూర్తయిన 2వేల గ్రామాలకు నవంబర్ 1 లేదా 2వ తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి భూహక్కు పత్రాలను పంపిణీచేసే అవకాశముందని అన్నారు. ఇప్పటికే జాప్యం జరిగినందున మరోమారు వాయిదా పడే అవకాశం ఉండకపోవచ్చని ఆయన స్పష్టం చేశారు. కావున ఈ నెల 15 నాటికి కలెక్టర్లు భూహక్కు- భూరక్ష పత్రాలు మంజూరుచేయబోయే పట్టదారుల వివరాలను నిశితంగా పరిశీలించి తమకు పంపాలని కోరారు. సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన ముసాయిదాను తొలుత ప్రచురించాలని, ప్రచురించిన ముసాయిదాపై కలెక్టర్లు నాలుగైదు రోజుల్లో నిశితంగా పరిశీలించి, మార్పులు, చేర్పుల జాబితాను ప్రక్కనపెట్టి తుది జాబితాను తమకు పంపాలని అన్నారు. ఆ జాబితా ఆధారంగా జగనన్న భూహక్కు-భూరక్ష పత్రాలు సిద్ధం అవుతాయని తెలిపారు. ఈ ప్రక్రియ ఈ నెల 22లోగా పూర్తికావాలని ఆయన వివరించారు. భూహక్కు పత్రాలలో ప్రచురణే కొలమానం అయినందున క్షుణ్ణంగా పరిశీలించిన పిదప మాత్రమే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో ప్రస్తుతం మంజూరుచేయబోయే గ్రామాలు మినహా మిగిలిన గ్రామాలన్నీ రానున్న మూడు నెలల్లో సర్వే పూర్తిచేసి భూహక్కు పత్రాల పంపిణీకి సిద్ధం చేయాలని ఆదేశించారు. హక్కు పత్రాలు పంపిణీ కాకుండా చేశామని చెప్తే వారిని సర్వీసు నుండి తొలగిస్తామని హెచ్చరించారు. గడువులోగా మ్యుటేషన్లు, వివాద స్థలాలపై చర్యలు తీసుకోవాలని, అలాగే కోర్టు పరిధిలో ఉండే భూసమస్యలపై ప్రతి రోజు కోర్టు జారీచేసే ఉత్తర్వులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను కోరారు.

మొదటి పేజీ తరువాయి

# రాష్ట్రానికి వచ్చే ఆదాయాలు గాడిలో ఉన్నాయి

వారికి అందుబాటులో తీసుకు రావాలి. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ సిద్ధంచేయాలి. అక్రమ మద్యం తయారీ, నిరోధంపై గట్టి చర్యలు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఆదాయాలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలో ఐఏఎస్‌అధికారులు కృష్ణబాబు, రజత్ భార్గవ, నీరబ్ కుమార్ ప్రసాద్, గుల్జార్‌లను సభ్యులుగా పెట్టాలి. రెండు వారాల్లోగా ఈ కమిటీ నివేదిక ఇవ్వాలి

రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన సేవలు ఏంటి? వాటివల్ల ఎలాంటి హక్కులు దఖలు పడతాయి? అది ప్రజలకు ఎలా ఉపయోగం అన్నదానిపై అవగాహన కల్పించాలి. అలాగే రిజిస్ట్రేషన్ చేయించుకునేవారికి సులభతర, పారదర్శక విధానాలను అందుబాటులోకి తీసుకురావాలి. నాన్ రిజిస్ట్రేషన్ పరిస్థితులను పూర్తిగా తొలగించాలి, ఇందులో ప్రొఫెసనల్ ఏజెన్సీల సహాయాన్ని తీసుకోవాలి. ఆస్తుల విలువ మదింపు, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన దగ్గర పరిస్థితులు ఎలా ఉన్నాయి? తదితర అంశాలపై హేతుబద్ధత ఉండేలా చూడాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రజలకు సులభతరం చేసేందుకు, అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రొఫెషనల్ ఏజెన్సీల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో సంపూర్ణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నడిచేందుకు తగిన మార్గదర్శకాలను కూడా రూపొందించాలి. భూములు, ఆస్తులే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన సేవల వివరాలను పోస్టర్ల రూపంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ ఫిర్యాదు నంబరు ఉంచాలన్న సీఎం. ఈ పోస్టర్లను అన్ని కార్యాలయాల్లో ఉంచాలి. గనులు, ఖనిజాల నుంచి గతేడాది సెప్టెంబరు వరకూ రూ.1,174 కోట్ల ఆదాయం కాగా, ఈ ఏడాది సెప్టెంబరు వరకూ రూ.1400 కోట్లు ఆదాయం. మొత్తం ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 43శాతం పెరుగుదల ఉంటుందని అంచనాగా అధికారులు తెలిపారు. మైనింగ్ కోసం ఇప్పటికే అనుమతులు పొందిన వారు, లీజు లైసెన్సులు పొందినవారు మైనింగ్ ఆపరేషన్ కొనసాగించేలా చూడాలి. దీనివల్ల ఆదాయాలు పెరుగుతాయి. ఆపరేషన్‌లో లేనివాటిపై దృష్టిపెట్టి, లీజుదారులకున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. మైనింగ్ ఆపరేషన్ చేయకపోవడానికి కారణం ఏంటి? వారికున్న ఇబ్బందులు ఏంటి? వారికి చేదోడుగా ఎలా నిలవాలి? తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఒక మార్గదర్శక ప్రణాళిక రూపొందించుకోవాలి. ప్రతినెలా కూడా సమగ్ర సమీక్ష జరిపి, ఆదాయాలు వృద్ధి చెందేలా తగిన చర్యలు తీసుకోవాలి. లక్ష్యాలను చేరుకుంటున్నామా లేదా అన్నదానిపై నిరంతరం సమీక్ష చేయాలి. ఇతర రాష్ట్రాలతో పోల్చితే సానుకూల పరిస్థితులను సృష్టించుకోవడం ద్వారా... రవాణా శాఖలో ఆదాయం పెంచుకునేలా చర్యలు తీసుకోవాలి. కేవలం పన్నులు పెంచడమే దీనికి పరిష్కారం కాదని, వినూత్న ఆలోచనలు చేయాలి. పక్కరాష్ట్రాలతో పోలిస్తే.. వాహనాల కొనుగోలుకు తగిన సానుకూల పరిస్థితులు రాష్ట్రంలో ఉండేలా ఆలోచనలు చేయాలి. ప్రభుత్వం నుంచి డబ్బు తీసుకుని డీలర్లు వాహనాలు ఇవ్వని ఘటనలు వెలుగు చూశాయి. దీనిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి (ఎక్సైజ్ శాఖ ) కె నారాయణస్వామి, విద్యుత్, అటవీ పర్యావరణ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, అటవీపర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, ఎక్సైజ్ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వై మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, కమర్షియల్ టాక్స్ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# 'గడప గడప'తోనే మెజార్టీ సీట్లు

జగన్మోహన్ రెడ్డి భావిస్తుంటే, ప్రతిపక్షాలు స్వలాభం కోసం అడ్డుపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రాజధాని నిర్మించే కన్నా ఆ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం వినియోగిస్తే బాగుంటుందని సుబ్బారెడ్డి అభిప్రాయపడ్డారు. రైతుల పాదయాత్రలో ఆకుపచ్చ చొక్కాల వెనక పచ్చ చొక్కాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రకు దండయాత్రగా వస్తున్న పాదయాత్రకుల కళ్లు తెరుచుకునేలా బుద్ధి చెప్పాలని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి విజయబావుటా ఎగురవేయడం తథ్యమని, ఇందుకు అవసరమైన వ్యక్తులతో మాట్లాడడానికి తాను సిద్ధంగా ఉన్నానని సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలోని నాలుగు సీట్లు కోల్పోయినా, ఆ తరువాత జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో 14 వార్డులకు గాను 10 వార్డులు గెలుచుకున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వై ఎస్ ఆర్ సి పి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న ఆడారి ఆనంద్ కుమార్ ఎవరికి ఏ సమస్య వచ్చినా సత్వరమే పరిష్కరిస్తున్నారని, అవసరమైతే ఆయన సొంత నిధులు కూడా ఖర్చు పెట్టి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆనంద్ ను ఆదరించాలని మంత్రి అమర్ నాథ్ విజ్ఞప్తి చేశారు.

జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆడారి ఆనంద్ కుమార్ కు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. తనతో పాటు మరికొంతమంది ఎమ్మెల్యేలు ఇప్పుడున్న నియోజకవర్గాల నుంచి కాకుండా వేర్వేరు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తారంటూ తెలుగుదేశం పార్టీ మైండ్గేమ్ ఆడుతోందని, దాంట్లో ఎవరూ చిక్కుకోవద్దు అని చెప్పారు. ప్రతిపక్షాలకు మీడియా బలం ఉంటే, వైయస్సార్ సిపి కి ప్రజా బలం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల 90 శాతం మంది ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఆయన అన్నారు. చంద్రబాబుకు విశాఖ ప్రజల ఓట్లు కావాలని, విశాఖను పరిపాలన రాజధానిగా చేసి ఉత్తరాంధ్ర అభివృద్ధి చేస్తాం అంటే ఆయన అడ్డుకుంటున్నారని విమర్శించారు. పంచ గ్రామాల సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వైవీ సుబ్బారెడ్డిని, అవంతి శ్రీనివాస్ కోరారు. సీనియర్ నాయకులు రెహమాన్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో విజయం సాధించేందుకు కొద్ది మంది వ్యక్తులను సమన్వయ పరచాలని సుబ్బారెడ్డిని కోరారు. ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మరో కార్యాలయాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.

# ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు రావడాన్ని స్వాగతిస్తాం

కొత్త పార్టీలు రావడాన్ని స్వాగతిస్తామని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. కొత్త పార్టీల వల్ల పోటీ పెరిగి తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోవచ్చన్నారు. ప్రజల అంశాలపై విధానపరమైన అంశాలతో పార్టీలు వస్తే మంచిదేనన్నారు. కొత్త పార్టీల రాకపై మేము విశ్లేషించమని తెలిపారు. తమది రాజకీయం కోసం రాజకీయ ఎత్తుగడలు వేసే పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని పారదర్శకంగా చేస్తున్నామని, అందుకే ప్రజలు తమను సొంతం చేసుకున్నారన్నారు. 'మా విధానం మాకు ఉంది, మేము ప్రజల కోసం రాజకీయం చేస్తున్నాం. కాబట్టి ప్రజలు మాకే మద్దతు ఇస్తారని నమ్ముతున్నాం. అంతిమ నిర్ణేతలు ప్రజలే. రాష్ట్ర అభ్యున్నతే ముఖ్యం. పక్క రాష్ట్రాల గురించి మేము మాట్లాడటం లేదు. వాళ్లు అక్కడి విషయాలు వదిలేసి మా గురించి ఎందుకు విమర్శలు చేస్తున్నారు. భవిష్యత్తు రాజకీయాల కోసం వాళ్లు అలా చేస్తున్నారేమో మాకు తెలియదు. తెలంగాణ నేతలు మా గురించి మాట్లాడటంతోనే మేము స్పందించాల్సి వచ్చింది. మేము ఇక్కడి వ్యవహారాలకు మాత్రమే కట్టుబడి ఉన్నాం. మేము ఏ ప్రాంతానికి వ్యతిరేకం కాదు. అందరూ బాగుండాలనేదే వైఎస్సార్ సీపీ సిద్ధాంతం.

# తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పూర్వవైభవానికి అందరూ సమిష్టిగా కృషిచేయాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జీపిలుపు నిచ్చారు టీడీపీ విశాఖ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులుగా నన్ను నూతనముగా పార్టీ నియమించి నందుకు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, దక్షిణ నియోజకవర్గం క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా బాబ్జి నీ కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించి గౌరీ, పరమేశ్వరుల ప్రతిమ బహుకరించారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్ఠతకు చేస్తున్న కార్యక్రమాలను విల్లూరి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను, అకృత్యాలను ప్రజ ల్లోకి వివరించాల్సిన అవసర ముందన్నారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడం తధ్యమని, ఎటువంటి బెదిరింపులకు, ప్రలోభాలకు లొంగకుండా పార్టీని అధికారం లోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సింగంపల్లి మాధవి, ఎల్ కనకదుర్గ, బొడ్డేటి బిందు, లక్ష్మి, పి మంగ రత్నం, సూరిశెట్టి శంకర్రావు, వేగి వెంకట అప్పారావు, రాచ మడుగుల అరుణ, చిన్న, ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేకువజామునే జోరు వానలో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి..



అల్లూరి జిల్లా, విజయభాను.పాడేరు నియోజకవర్గం, పాడేరు మండలము, లగిశపల్లి సచివాలయం, వంజంగి పంచాయతీ,దొడ్డిపల్లి, బొర్రా మామిడి గ్రామంలో...

ఘనస్వాగతం పలికిన దొడ్డిపల్లిగ్రామస్థులు ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పధకాలు అందుతున్నాయ లేదా అభివృద్ధి ఎలా ఉంది అన్ని అడిగి తెలుసుకున్న పాడేరు శాసనసభ్యులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో సంప్రదించి ఖచ్చితంగా నెరవేరుస్తా అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి168 గడపకు సందర్శించిన ఎమ్మెల్యే ప్రతి గడపకు జయహొ జగన్ అన్న అనే నినాదంతో ఆదివాసీ గొంతు వినిపిస్తున్నారనీ అన్నారు.రానున్న ఎన్నికల్లో 2024 మళ్ళీ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి జగన్ అన్న ను ముఖ్య మంత్రి చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొంజుబబు, జిల్లా వ్యసాయ సలహా మండలి అద్యక్షులు సరస్వతి, ఎంపిటిసి రామకృష్ణ పాత్రుడు, వైస్ ప్రెసిడెంట్ సత్య నారాయణ, మండల అధ్యక్షలు సీదరి రాంబాబు, వార్డ్ మెంబర్ రాజారావు, మాజీ సర్పంచ్ కన్నపాత్రుడు, కోడా సుశీల, సింహాచలం, అధికారులు, అనదికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# అట్టహాసంగా 'శతమానం సిల్క్స్' ప్రారంభం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగర వాసులకు సరసమైన ధరలతో అన్ని వస్త్రాలు లభించేలా వస్త్ర దుకాణం ఏర్పాటు చేయడం అభినందనీయమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు అన్నారు. సీతమ్మధార, ఆశీర్వాద్ అపార్ట్మెంట్ లో బుధవారం శతమానం సిల్క్స్ వస్త్రా దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం వ్యాపారానికి అనుకూలమన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అత్యంత సరసమైన ధరలకు అందించడం ద్వారా వినియోగదారుల ఆదరాభిమానాలను పొందవచ్చన్నారు. త్వరలోనే ఈ వస్త్ర దుకాణం వినియోగదారుల మన్ననలు పొంది దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శతమానం సిల్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ బూదాటి మనోజ్ కుమార్ ను అభినందించారు.

## విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి స్టడీ గురు ఆస్ట్రేలియా ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ గొప్ప అవకాశాలు కల్పించాలి మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి స్టడీ గురు ఆస్ట్రేలియా ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ గొప్ప అవకాశాలు కల్పించి వారి కెరీర్ కు బాటలు పరవాలని మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆకాంక్షించారు. విశాఖ ద్వారానగర్ లో స్టడీ గురు ఆస్ట్రేలియా ఓవర్సీస్ ఎడ్యు కేషన్ కన్సల్టెన్సీ ని బుధవారం అమర్నాథ్ ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. అనంతరం కేఎల్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం తో కలిసి బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కలిగి విదేశాలలో విద్యను అభ్యసించే అభిలాష ఉన్నవిద్యార్థినీ విద్యార్థులకు అద్భుత అవకాశమన్నారు. విదేశాల్లో పనిచేసిన అనుభవమున్న కన్సల్టెన్సీ అధినేతలు విద్యా ర్థుల కెరీర్ ను అద్భుతంగా తీర్చిదిద్దగలరని ఆశాభావం వ్యక్తం చేసారు.సంస్థ అదినేతలు ప్రసాద్ కలగర్ల, ఎన్ వీ నాగమన్నార్ లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు ఒక సంవత్సరం ఆస్ట్రేలియా ప్రభుత్వం ధృవీకరించిన హైదరాబాద్ విద్యాసంస్థల్లో ఒక సంవత్సరం విద్య పూర్తి చేసి తదుపరి మూడు సంవత్సరాల విద్యకోసం ఆస్ట్రేలియా లోని కాలేజీ లేదా యూనివర్సిటీలలో ఏర్పాటు చేస్తామన్నారు.విద్యార్థులు ఆస్ట్రేలియా వెళ్లిన తర్వాత విద్యతో పాటు పార్ట్ టైంఉద్యోగావకాశాలు కల్పించడం తామసంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. మధ్య,దిగువ మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో అవకాశం కల్పిస్తున్నామన్నారు. 30 సంవత్సరాలు విదేశంలో వివిధ వివిధ సంస్థల్లో పనిచేసిన అనుభవమున్న ప్రసాద్, ఎస్బీఐ రిటైర్డ్ చీఫ్ మేనేజర్ గా సేవలందించిన నాగమన్నారు ల అనుభవంతో విద్యార్థుల కెరీర్ ను అద్భుతంగా మలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు (రవి) పలువురు శ్రేయోభిలాషులు,బంధు మిత్రులు పాల్గొని సంస్థ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మూడు రాజధానులకు మద్దతుగా ప్రత్యేక పూజలు



గాజువాక (విజయభాను న్యూస్) : గాజువాక కుంచుమాంబ అమ్మ వారి దేవాలయం వద్ద పాలన వికేంద్రీ కరణకు ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ తీసుకున్న మూడు రాజ ధానుల ఏర్పాటుకు మద్దతుగా వైకాపా శ్రేణుల అద్వైర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆలోచనలకు అనుగుణంగా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలన్న సంకల్పానికి దేవుడి ఆశీర్వాదం కూడా తోడవ్వాలని కోరుతూ మరోపక్క ఒక ప్రాంతం అభివృద్ధిని మాత్రమే కోరుకునే వారి మనసులు మార్చాలని అమ్మవారిని వేడు కుంటూ విజయాలకు నెలవైన విజయదశమి రోజున ఈ కార్యక్రమం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, ఊరుకోటి అప్పారావు,పరదేశి,పల్లా చిన్నతల్లి,దొడ్డి రమణ, బొడ్డ గోవింద్,చిత్రాడ రమణ,యువశ్రీ, రోజా రాణి, జుట్టు లక్ష్మి,మంత్రి శంకర్ నారాయణ, వెంకటేష్,మల్ల కుమార్, ,పల్లా పెంటారావు, లోకనాథం, పెద్దాడ రాము, ఎలమంచిలి అప్పారావు, చిరంజీవి, రవెంకటేష్ సంపంగి ఈశ్వరరావు,సన్నీ, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ద్వారానే ప్రజలకు మరింత మేలు

### మాకవరపాలెం లో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ వెల్లడి



టిఫిన్ కొట్టు వద్ద వివరిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారానే ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని తాము గుర్తించామని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రజలకు వివరించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ రుత్తల సర్వం వైసీపీ పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు ఆయనకు ఘనంగా స్వాగతం ఏర్పాట్లు చేశారు. అనంతరం గ్రామంలో గడప గడపకు తిరిగారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా వస్తున్న లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ ఎంపీడీవో అరుణశ్రీ, ఎస్సై రామకృష్ణ, వాలంటీర్లు,సచివాలయం సిబ్బంది పలు ప్రభుత్వ శాఖల అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు పెట్ల భద్రాచలం గొంతిన హరిబాబు పాసెపు నాగేశ్వరరావు, బంకు నాయుడు, బొడ్డు గోవిందు పిళ్ళా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎదుటివారికి సేవ చేయాలని ఆలోచన కలిగి ఉండాలి

### విశాఖ పార్లమెంట్ కాంగ్రెస్ అధ్యక్షులు భోగి రమణ

### భోగి రమణ జన్మదినం సందర్భంగా పలు ప్రాంతాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ప్రతి ఒక్కరు ఎదుటివారికి సేవ చేయాలని ఆలోచన కలిగి ఉండాలని తద్వారా కొంత మంది నిరుపేద కుటుంబాల కుటుంబాల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని దక్కించుకోవచ్చని విశాఖ పార్లమెంట్ కాంగ్రెస్ అధ్యక్షులు భోగి రమణ అన్నారు. విశాఖ జిల్లా భీమునిపట్నం జోన్ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు ఆయన జన్మదిన సందర్భంగా నిర్వహించారు భీమిలి జోన్ ఎగువపేట బోయ వీధి తోట వీధి తదితర ప్రాంతాల్లో చీరలు పంపిణీ చేశారు అదేవిధంగా తాలవలసలో ఉన్న అనాధ బాలల ఆశ్రమంలో పండ్లు చాక్లెట్లు బిస్కెట్లు స్వీట్స్ పంపిణీ చేసి వారి మధ్యలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు భవిష్యత్తులో పలు సేవా కార్యక్రమాలకు ముందుకు వస్తానన్నారు.

# ఎన్టీపీసి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలు




పరవాడ, (విజయభాను న్యూస్) : అనకాపల్లిజిల్లా పరవాడ మండలం ఎన్టీపీసి సింహాద్రి ఆధ్వర్యంలో ఎనర్జీ కన్జర్వేషన్ పై రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామని ఎన్టీపీసి పీఆర్వో టి మల్లయ్య వెల్లడించారు.ఈ పోటీలను రెండు గ్రూపులుగా నిర్వహిస్తామని గ్రూపు ఎ లో 5,6,7 తరగతులు,గ్రూపు బి లో 8,9,10 తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని,పోటీలలో పాల్గొనే విద్యార్థులు ప్రధానంగా విద్యుత్ శక్తి సమర్థ వినియోగంపై సొంత అభిప్రాయాన్ని చిత్రీకరించాలని తెలిపారు.పోటీల్లో పాల్గొనే వారు అక్టోబరు 25 లోపు తమ పేర్లు రిజిస్టరు చేసుకోవాలని తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహు మతిగా రూ.50,000/-,రెండవ బహు మతిగా రూ.30,000/-,మూడవ బహుమతిగా రూ.20, 000/-,నాల్గవ బహుమతిగా రూ.7500/-,జాతీయ స్థాయిలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.1,00,000/-,రెండవ బహుమతిగా రూ.50,000/-,మూడవ బహుమతిగా రూ.20,000/-,నాల్గవ బహుమతిగా రూ.15,000/- అందజేయ బడతాయని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పీఆర్వో మల్లయ్య తెలియజేసారు.

# దుగ్గాడ వాగు వద్ద వ్యక్తి గల్లంతు

### భారీ వర్షాలకు ఈ సంఘటన చోటు చేసుకోవడం దారుణం



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం(విజయభాను న్యూస్) : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు బైపురెడ్డి పాలెం బ్రిడ్జి కింద నుండి వెళ్తున్న వాగు ఉగ్రరూపం దాల్చింది. దుగ్గాడ గ్రామంలోని రైతులు అదే వాగును దాటి తమ భూముల్లోనికి ప్రతిరోజు వెళ్లి వస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే గురువారం కూడా నిద్దర సత్తిబాబు (35) అనే వ్యక్తి తమ భూముల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తుండగా మెట్లు వద్ద జారి గెడ్డలో కొట్టుకుపోయినట్లు గ్రామస్తులు తెలియజేశారు. విషయాన్ని రూరల్ పోలీసులకు తెలియజేశామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత విలేకరులతో మాట్లాడుతూ సాయంత్రం కావడం, దీంతో పాటు వాగు ప్రవాహం తీవ్రంగా రావడంతో ఫైర్ స్టేషన్ సిబ్బంది కూడా వాగులోకి దిగే అవకాశం లేకుండా పోయిందన్నారు. గల్లంతైన వ్యక్తికి వివాహం కాలేదు. ఇద్దరు అక్కచెల్లెళ్ళు ఉన్నారు. వారిద్దరికీ వివాహం అయింది. తండ్రి లేడు. తల్లి రోధిస్తూ ఉంది. ఆమె బాధను చూడలేకపోతున్నామని సర్పంచ్ లలిత భర్త శ్రీనివాసరావు విలేకరుల ముందు వాపోయారు.

# విజయభాను సంపాదకీయం

## సాధ్యమేనా...?

దేశంలో ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ సేవలను అందించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రకటించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఆరో ఎడిషన్‌లో కొన్ని కార్పొరేట్ సంస్థలు అందించే 5జి సేవలను ప్రారంభిస్తూ ఆయన చేసిన ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. 5జి సేవలతో దేశంలో టెలికాం విప్లవం రానుందని కూడా ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ సేవల మూలంగా ఇంటర్నెట్ వేగం పెరుగుతుంది. డౌన్‌లోడ్, అప్‌లోడ్ సమయం ఎంతో తగ్గిపోతుంది. అనేక కొత్త సాంకేతికతలను తేలికగా సాధించవచ్చు. అయితే, టెలికాం రంగంలో అత్యంత కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌ను విస్మరించి ఆ లక్ష్యాలను అందుకోవడం సాధ్యమేనా అన్నది అత్యంత కీలకమైన ప్రశ్న! దేశంలో 4జి సాంకేతికతను ప్రారంభించి ఏళ్లు గడిచిపోయాయి. ఇప్పుడు ఏ కార్పొరేట్ సంస్థలైతే 5జి సాంకేతికతను అందించడానికి ఉరుకులు పెడుతున్నాయో, దాదాపుగా అవే సంస్థలు 4జి సాంకేతికతను కూడా మార్కెట్ చేశాయి. అయితే, దేశంలో అన్ని మారుమూల ప్రాంతాలకు 4జి సేవలు అందాయా అంటే లేదనే సమాధానం వస్తుంది. కరోనా రక్కసి కోరలు చాచి విరుచుకుపడిన సమయంలో దేశంలో డిజిటల్ అంతరం ఎంతగా ఉందో స్పష్టంగా చూశాం. స్మార్ట్ ఫోన్లు కొనలేని దుస్థితిలో దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలు వున్నాయన్న సంగతిని కరోనా బట్టబయలు చేసింది. స్మార్ట్ ఫోన్లు ఉన్న వారు కూడా సిగల్ అందక చెట్లు, గుట్టలు ఎక్కి నానా తంటాలు పడాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడింది? ప్రధాని వత్తాసు పలికిన కార్పొరేట్ సంస్థలు గిట్టుబాటు కాదన్న కారణంతో సిగల్స్‌కు అవసరమైన మౌలిక వనరులను ఆ ప్రాంతాల్లో ఏర్పాటు చేయకపోవడం వల్లే కదా! ఇప్పుడు ఆ సంస్థలకే 5జి సేవలను అప్పగించి డిజిటల్ సమానత్వాన్ని సాధిస్తామంటే నమ్మడం ఎలా?

ప్రభుత్వరంగ బిఎస్ఎన్ఎల్ దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంది. టెలికాం వ్యవస్థను, టెలిఫోన్‌ను సామాన్యుడికి చేరువగా తీసుకువెళ్లింది. 3జి సాంకేతికతను దేశంలో ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆ సంస్థదే! ఒకప్పుడు దేశానికి 3జి సాంకేతికతను పరిచయం చేసిన బిఎస్ఎన్ఎల్ ఇంకా 4జి లోకి అడుగు పెట్టనే లేదు! ఈ ఏడాది నవంబర్‌లో ఆ సంస్థ 4జి లోకి అడుగు పెడుతుందని, వచ్చే ఏడాది చివరినాటికి 5జి సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని చెబుతున్నారు. ఇది ఆచరణలోకి వచ్చేంతవరకు సందేహమే! మరోవైపు పాలక వర్గాల సహకారంతో జియో, ఎయిర్‌టెల్, వోడా వంటి కార్పొరేట్లు బిఎస్ఎన్ఎల్ మార్కెట్‌ను పట్టణ ప్రాంతాల్లో కబ్జా చేశాయి.

ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా 24,680 గ్రామాలకు 4జి సేవలు అందడం లేదు. వాస్తవంలో ఈ సంఖ్య ఇంకా ఎక్కువ ఉండే అవకాశం ఉంది. ఈ గ్రామాలకు ఆ సేవలను విస్తరింపచేయడానికి ఘనత వహించిన కార్పొరేట్లు ముందుకు రావడం లేదు. భద్రతా కారణాల రీత్యా సున్నితమైన ప్రాంతాల్లోనూ, ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోనూ ఇంకా 2జి సాంకేతికతనే కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని ప్రజానీకం కూడా పూర్తి స్థాయిలో ఇంటర్‌నెట్‌ను అందిపుచ్చుకుంటేనే ప్రధాని చెప్పిన టెలికాం విప్లవం సాకారమవుతుంది. అది జరగాలంటే, డిజిటల్ కనెక్టివిటీని మారుమూల ప్రాంతాలకు విస్తరించడంతో పాటు, డేటా ధరను అందుబాటులో ఉంచి తీరాలి. బిఎస్ఎన్ఎల్ నూరు శాతం దేశీయ పరిజ్ఞానాన్ని వినియోగించి 4జి సాంకేతికను రూపొందించింది. 5జి కి కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఆత్మనిర్భర్ భారత్ పేరుతో స్వదేశీ జపం చేసే మోడీ సర్కారుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిఎస్ఎన్ఎల్ 4జి ని ప్రజానీకానికి అందించాలి. 5జి సాంకేతికకు అవసరమైన స్పెక్ట్రమ్‌ను కేటాయించడంతో పాటు అడ్డంకులు తొలగించాలి. దీనివల్ల డేటా ధరలు తగ్గుముఖం పడతాయి. ఆత్మనిర్భర్ భారత్ నినాదాన్ని ఆచరణలో చూపిన తొలి ప్రభుత్వ రంగ సంస్థగా బిఎస్ఎన్ఎల్ నిలుస్తుంది. దీంతో పాటు ఆ సంస్థ పునరుద్ధరణకు ప్రకటించిన 67,464 కోట్ల రూపాయల ప్యాకేజిని తక్షణం విడుదల చేసి, విస్తరణ పనులు ముమ్మరం చేయాలి. అప్పుడే డిజిటల్ లక్ష్యాలు దేశ ప్రజలందరికీ అందుతాయి.



ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి విశాఖ విచ్చేసిన సందర్భంగా ప్రభుత్వ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు.



టి.టి.డి చైర్మన్ మరియు వైఎస్ఆర్సీపీ విశాఖ,అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జీ అయిన వై.వి.సుబ్బారెడ్డి ని విశాఖలోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి జిల్లాలో పార్టీ అభివృధి గురించి చర్చించిన మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, చిత్రం లో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ వున్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురైన మృతుని కుటుంబానికి నష్టపరిహారం

ఆమదాలవలస (విజయభాను న్యూస్) : : ఆమదాలవలస మండలం చీమల వలస గ్రామానికి చెందిన గొడ్డు సంధ్య కు నష్టపరిహారంగా ఐదు లక్షల రూపాయల బాండును అందజేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం. చీమలవలస గ్రామానికి చెందిన గొడ్డు శ్రీకాంత్ అనే యువకుడు, గత ఏప్రిల్ నెల పదో తేదీన విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు.కొబ్బరి చెట్టు ఎక్కుతుండగా 9 గంటల సమయంలో చెట్టుకు అత్యంత సమీపంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు యువకుడుకి తగలడంతో జరిగిన ప్రమాదంలో శ్రీకాంత్ ప్రాణాలు కోల్పోయాడు. మృతుని కుటుంబానికి ప్రభుత్వ సాయంగా ఐదు లక్షల రూపాయలు విడుదలయ్యాయి. విడుదలైన నగదు మొత్తాన్ని బాండ్ రూపంలో మృతుడు సతీమణి గొడ్డు సంధ్యకు గురువారం ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం చేతుల మీదగా బొడ్డేపల్లి పేట వార్డులో గడపగడపకు తిరుగుతున్న సమయంలో ఈ బాండును అందజేశారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీమలవలస నాయకులు టిఎస్పిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మామిడి రమేష్ కుమార్ మామిడి ప్రభాకర్ పొన్నాడ చిన్నారావు మరియు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కవి సమయం

## దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గుణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న
గానివానివలెనె కాంతురవని
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

మాసం : ఆశ్వీయుజ; తిథి : ద్వాదశి ఉ.6.48; త్రయోదశి తె.5.02 శతభిషం సా.6.50; రా.వ.12.59ల 2.31.

శుక్రవారం 07-10-2022

a **మేషం** : కొంతమంది సూటిపోటి మాటలు పడటం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. b **వృషభం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. అకాల భోజనం, ప్రశాంతత లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు.C **మిథునం** :మీరు చేసే పనులకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యులకు బహుమతులను అందజేస్తారు. రాబోయే కాలంలో ఖర్చులు, అవసరాలు మరింత పెరిగేందుకు ఆస్కారం ఉంది. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండటం మచిది.d **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహు మతులను అందజేస్తారు. మధ్యవర్తిత్వం వహించుట వల్ల ఇబ్బందులను ఎదుర్కొం టారు. మీలోని శక్తిసామర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు.e **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు , లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యోగస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. f**కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది.g **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. వాహన చోదకులకు ఆటంకాలు తప్పవు. బంధు మిత్రులతో మనస్పర్థలు తలెత్తు తాయి. చేతి వృత్తి వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ రంగాల వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది.h **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. మిత్రుల కారణంగా మీ కార్యక్రమాలు మార్చుకోవలసి వస్తుంది. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికమవుతాయి. సిమెంట్, ఇసుక, ఐరన్, కలప వ్యాపారులకు పురోభివృద్ధి.i **ధనుస్సు** :వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యం తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టే ఆస్కారం ఉంది. దైవ కార్య క్రమాలకు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు.j **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంతరరాలెదుర్కోవలసి వస్తుంది.k **కుంభం** :చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. మీ జీవిత భాగస్వామి సలహా తీసుకోవడం శ్రేయస్కరం. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారికి ఓర్పు, నేర్పు పరీక్షా సమయం. అనవసరపు వాగ్ధానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. రుణ యత్నాలు వాయిదా పడతాయి. దూర ప్రయాణాలు విసుగు కలిగిస్తాయి. L **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఇంట ర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. పత్రాలకు సంబంధించిన విషయాలలో ఏకాగ్రత ముఖ్యం. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు.



# అన్వేషకులు

## సంకీర్తన

లోకం శోకమయం అని గుర్తించిన బుద్ధుడు, దాన్ని తొలగించేందుకు మార్గాన్వేషణ సాగించాడు. దుఃఖం చీకటిలాంటిది. దూషించినా, శపించినా, పోట్లాడినా అది పోదు. చిరుదివ్వె వెలిగిస్తేనే అంధకారం తొలగుతుంది. కాంతికి రణాలే లోకాన్ని సంతోషంతో నింపుతాయి.

అన్ని దుఃఖాలకు మూలకారణం కోరికలని బుద్ధుడు కనుగొన్నాడు. చుట్టుముట్టిన కాంక్షల కారుచీకటి తొలగేలా, మానవాళికి దివ్యమైన మార్గం చూపే దివ్వెను వెలిగించాడు. స్వార్థం, అహంకారం ఉన్నచోట శాంతి అనేకాంతి కిరణానికి చోటు వుండదు. లోకానికి దారిచూపిన మహాత్ములందరూ, ముందుగా తమలోని తిమిరంతో సమరం చేసినవారే. బుద్ధుడిలా కఠోరదీక్ష వహించి, మార్గాన్వేషకులుగా మారినవారే. వారు లోకం సుఖసంతోషాల కోసం తమ సుఖాల్ని వదులుకున్నారు. ప్రకృతి ధర్మాల్ని అసాంతం పరిశీలించారు. చావు పుట్టుకల గుట్టు తెలుసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు 'గీత' ద్వారా అందించిన సందేశం అదే. ఆధునిక యుగంలో స్వామి రామతీర్థ ఇచ్చిన సమాధానం అదే!

రామతీర్థ రుషీకేశ్‌లో ఉన్నప్పటి సంఘటన ఇది. ఒకరోజు ఆయన బంధువు దుఃఖిస్తూ అక్కడికి వెళ్లాడు. ఆయన ప్రశ్నార్థకంగా చూశారు. ఇంకేముంది నాయనా! అంతా అయిపోయింది. మీ గ్రామం మురళీవాలాలో వుండే నీ కుమారుడు చనిపోయాడు' అన్నాడా బంధువు.

స్వామిలో ఎలాంటి చలనం కనిపించలేదు. 'గాలి వీస్తుంటుంది. నీరు ప్రవహిస్తుంటుంది. అవి ఎంత సహజమో, చావు పుట్టుకలు సైతం అంతే. ఈ సహజ పరిణామానికి నువ్వుగాని, నేను గాని విలపించడం ఎందుకు' అని ప్రశ్నించి ఆయన తిరిగి ధ్యానంలోకి వెళ్లిపోయారు. ప్రకృతి పరమ రహస్యాన్ని విజ్ఞాన శాస్త్రవేత్తలా, ఆధ్యాత్మిక తత్వవేత్తా తెలుసుకోగలడని ఆయన నిరూపించారు.

జపాన్, ఇంగ్లాండ్, ఈజిప్ట్, అమెరికా దేశాల్లో పర్యటిస్తూ రామతీర్థ సత్యాన్వేషణ కొనసాగించారు. 'కార్యసిద్ధి కావాలంటే ముందుగా మనసు చైతన్యవంతం కావాలి. నిరంతర నదీ ప్రవాహంలా అది మారాలి' అని ఆయన తేటతెల్లం చేశారు.

సత్యాన్వేషకులకు తరచుగా గురువులు తారసపడతారు. 'అందరికంటే నేనే గొప్ప, ఎవరి నుంచి ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని భావించేవారికి ఎక్కడా గురువు లభించడు. జీవితానుభవాలతో పండిపోయిన వృద్ధుల్లో పలువురు 'తెలుసుకోవాల్సింది చాలా ఉంది' అనే సత్యాన్ని గ్రహిస్తారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ బాల్యం నుంచే కవితలు రాసేవారు. ప్రకృతిని మనోహరంగా వర్ణించేవారు. ఓ రోజు ఓ బంధువు 'నీ భాష బాగుంటుంది. నీ కవిత్వం వినడానికి ఇంపుగా వుంటుంది. అందులోని భావాల్ని నువ్వు అనుభవాల్ని బట్టి రాస్తున్నావా, లేక కల్పనలా' అని సూటిగా ప్రశ్నించాడు. అవన్నీ కల్పనలు కావడంతో, ఠాగూర్ సమాధానం ఇవ్వలేదు. ఆ బంధువు ఒక నవ్వు నవ్వి వెళ్లిపోయాడు.

ఆ తరువాత ఒకనాటి సాయంత్రం ఠాగూర్ సముద్రతీరానికి షికారుకెళ్లారు. అక్కడ సూర్యుడు సముద్రజలాల్లో తళతళలాడుతూ ప్రతిఫలిస్తున్నాడు.

సముద్రం ఇవతల ఉన్న ఒక గుంటలోని నీటిలోనూ సూర్యకిరణాల కాంతి పడటాన్ని ఆయన చూశారు. 'నా అన్వేషణ ఫలించింది. పరమేశ్వరుడి ప్రతిబింబాన్ని ప్రతిచోటా దర్శించవచ్చు అనే సత్యం గ్రహించాను' అనుకుంటూ తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. ఆనాటినుంచి ఠాగూర్ రాసిన కవితల్లో ప్రకృతి వర్ణనతో పాటు దైవతత్వం ప్రతిఫలించడం మొదలైంది.

ఇదే సత్యం భాగవతం వంటి పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. మహర్షులు తమ ఆధ్యాత్మిక అనుభవాల్ని, అన్వేషణ ఫలితాల్ని పురాణాల రూపంలో వెల్లడించారు. అనంతర కాలంలో, ఆధునిక మేధావులు మళ్లీ అన్వేషణ సాగించడం ద్వారా అవే సత్యాల్ని తిరిగి ఆవిష్కరించారు!

# జోరువానలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమం...

## - విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు లో గడప గడపకు మన ప్రభుత్వము..
## - ముఖ్య అతిథిగా పాల్గొన్న వై.వి సుబ్బారెడ్డి, ఎంపీ ఎం వి వి





విశాఖపట్నం నార్త్ (విజయభాను న్యూస్): గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు న్యూ వెంకటేశ్వర కాలనీ సచివాలయం 1086244 అక్కయ్యపాలెం శ్రీనివాస్ నగర్ లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు మరియు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ,అనకాపల్లి,అల్లూరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్,టీటీడీ ఛైర్మన్ వై.వి సుబ్బారెడ్డి ,విశాఖ పార్లమెంట్ సభ్యులు యం వి వి సత్యనారాయణ పాల్గొని గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో

రాష్ట్ర కార్యదర్శులు చొక్కాకుల వెంకట్రావు,,రొంగలి జగన్నాథం,డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్,అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతి & శ్రీనివాస్,పి.ఉషశ్రీ,కె.కామేశ్వరి,రెయ్యి వెంకట రమణ,చల్లా రజిని& ఈశ్వర రావు,కె.వి.యన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర యాత కార్పొరేషన్ ఛైర్మన్ పిల్లి సుజాత,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి,మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి,బాక్సర్ రాజు,బులుసు జగదీశ్,పోతు సత్యనారాయణ,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకట రెడ్డి,పైడి రమణ,నీలి రవి,పీలా వెంకట లక్ష్మి,పి.సునీత,కె.పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాస్,సీనియర్ నాయకులు,రాష్ట్ర డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు& సభ్యులు,బూత్ కన్వీనర్లు & సభ్యులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు.

# వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో
## భీమిలి నియోజకవర్గం అధ్యక్షులు పి.రామకృష్ణ అధ్యక్షతన బీసీ సమావేశ కార్యక్రమం




విశాఖపట్నం(విజయభాను న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం అధ్యక్షులు పి రామకృష్ణ అధ్యక్షతన సంఘం రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సన్యాసినాయుడు పర్య వేక్షణలో బీసీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కొణతాల వెంకట శ్రీనివాస్ అలాగే అతిథులుగా ఆల్ ఇండియా వివిధ రాష్ట్రాల పెన్షనర్స్ ఫెడరేషన్ నేషనల్ వైస్ ఛైర్మన్ టి గోపాలకృష్ణ సంగం అదనపు ప్రధాన కార్యదర్శి కోటా రమేష్ ఆఫీస్ ఇంచార్జ్ కే కాత్యాయని పాల్గొన్నారు ముందుగా సంఘం సభ్యులందరికీ ఉచిత ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి భీమిలి సంబంధించిన కార్యదర్శులు నియమకం చేస్తూ ఆర్డర్ ఫార్మ్ అందజేయడం జరిగింది సంఘం నిర్వహణ సౌలభ్యం కొరకు ఏర్పాటుచేసిన ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక యొక్క పోస్టర్ ఆవిష్కరణ చేస్తూ విశాఖ రాజధాని కావాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కొణ తాల వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ మా యొక్క సంఘం ఉత్తరాంధ్ర జిల్లాలో చాలా ప్రతిష్టంగా ఉందని ప్రతి నియోజకవర్గంలోని ఆయా నియో జకవర్గ అధ్యక్షులు ఆ నియోజక వర్గంలో ఉన్న సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉండడం వల్ల మరి ముఖ్యంగా ఈ ఉత్తరాంధ్రలోనే సుమారు 60 శాతం పైగా బీసీలు ఉండడం చేత ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మా సంఘం కృషి చేస్తుందని అందులో భాగంగానే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదికని స్థాపించడం జరిగిందని అక్టోబర్ రెండో తేదీ మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లాలో ఎన్జీవోస్ హెూమ్ లో ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక పోస్ట్ ఆవిష్కరణ జరిగిందని అందులో భాగంగా ఈరోజు విశాఖపట్నం జిల్లాలో భీమిలి నియోజకవర్గం లో రాజధాని కావాలంటే పని చేయడానికి ముందుకు వస్తున్న ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందని త్వరలోనే విజయ నగరం జిల్లాలో కూడా ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక పోస్టర్ను ఆవిష్కరిస్తామని మూడు జిల్లాల సంబంధించిన సంఘం సభ్యులను అనుభవం ఉండి ఆసక్తిగల వ్యక్తులను ఈ కోర్ కమిటీలో సభ్యులుగా తీసుకుంటున్నామని ఇప్పటికే అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ఈ ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదికకు సలహా సంఘం ఛైర్మన్ గా రిటైర్డ్ జడ్జి బొడ్డేపల్లి రామారావుని నియమించు కున్నామని మేమందరం కలిసి విశాఖపట్నం రాజధాని కొరకు మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు ఫన్షనర్స్ అసోసియేషన్ నేషనల్ వైస్ ఛైర్మన్ టి గోపాలకృష్ణ మాట్లాడుతూ విశాఖపట్నం రాజధాని వస్తే యువతకు ఎంతో మేలు జరుగుతుందని కాబట్టి మన ఈ ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక ద్వారా యువతకు వాటి యొక్క ఆవశ్యకత తెలియజేయాలని ప్రజల్లో కూడా చైతన్యం రావాలని కోరుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రిటైర్డ్ ప్రభుత్వా టీచర్స్ ఆనందరావు భీమారావు శివ సూర్యనారాయణమూర్తి తది తరులు పాల్గొన్నారు.

# స్వామి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు ఐఐటికు ఎంపిక



గాజువాక (విజయభాను న్యూస్): ఉత్తరాంధ్రలో స్కౌట్స్ అండ్ గైడ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి రాష్ట్రపతి, రాజ్య పురస్కారం లభించింది. ఎన్ సిసి వారికి రాష్ట్రప్రభుత్వం రిజర్వేషన్ కల్పించే విధంగా రాష్ట్రపతి, రాజ్య పురస్కారం లభించిన విద్యార్థులకు ఐఐటి ప్రవే శంలో కూడా అవకాశం ఇవ్వ డం వలన గాజువాకకి చెందిన స్వామి విద్యానికేతన్ లో విద్యాభ్యాసం చేసిన పాలూరు పూజేష్, పాలూరు టానీషా, వి. యశ్వంత్ లకు నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ఐఐటి లలో ప్రవేశం లభించింది.

ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ డా. పి.లక్ష్మణ స్వామి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఉన్నత విద్యకు అవకాశం లభించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయు లకు, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గ నైజింగ్ కమీషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నదానం కార్యక్రమాలకు పైలా విరాళాలు



కె.కోటపాడు / దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని కె. సంతపాలెం శివారు కె.అగ్రహారం, కోరువాడ గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ అన్నసంతర్పణ కార్యక్రమానికి చెరో చోట ఐదు వేల రూపాయలు చొప్పున విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకాడ చిన్న,ఆదిరెడ్డి రమణ, వాకాడ దేముడు, పైలా స్వామినాయుడు, పైలా సీత అప్పారావు, వెంకట రమణ, నాని,కోరువాడ సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ చీపురుపల్లి రామారావు,పైలా యువసేన సభ్యుడు సింగంపల్లి దేముడు బాబు,కక్కల రమణ, చిటిమిరెడ్డి ఎరికినాయుడు, బోజింకి రాము, చీపురుపల్లి శ్రీను,చీపురుపల్లి నాయుడు, సింగంపల్లి సత్తిబాబు,కక్కల కన్నయ్య, కక్కల ఈశ్వరరావు, సింగంపల్లి పెంటయ్య, రంధి కోటేశ్వరరావు, కక్కల అప్పలరాజు, వేచలపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలలో పాల్గొన్న విజయ వినీత కొనాల



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి మహెూత్సవాలు డాబా గార్డెన్స్, దొండపర్తి, షీలా నగర్ పరిసర ప్రాంతంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజల నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రత్యేక పూజలో వైసిపి మహిళ నేత విజయ వినిత కొనాల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రాజధానుల ఏర్పాటుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందు తాయన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయానికి భగవంతుడు ఆశీర్వాదంతో పాటు ఒకే రాజధాని కావాలనే ప్రతిపక్ష పార్టీల నేతల మనసులు మార్చాలని ఆకాంక్షిస్తూ అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశామన్నారు.

# శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవానికి పటిష్టమైన పోలీసు బందోబస్తు

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐ.పి.ఎస్.,



విజయనగరం (విజయభాను న్యూస్) : పట్టణంలో ఈ నెల 10, 11 తేదీల్లో జరగబోవు శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవానికి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లుగా గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిరిమానోత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు బందోబస్తును 22 సెక్టార్లుగా విభజించి, సుమారు 3000 మంది పోలీసులను రెండు షిఫ్టులుగా విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తులో ఎస్పీ, అద నపు ఎస్పీ, 12 మంది డిఎస్పీలు, 63 మంది సిఐలు/ఆర్ఐలు, 166 మంది ఎస్ఐలు/ఆర్ఎస్ఐలు, 11 మంది మహిళా ఎస్ఐలు మరియు స్పెషల్ పార్టీ సిబ్బందితో సహా సుమారు 3000మంది పోలీసు అధికారులను, సిబ్బందిని బందో బస్తు నిమిత్తం వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మొత్తం బందోబస్తును, కమాండ్ కంట్రోల్ పర్యవేక్షించేందుకు పోలీసు అధికారులను నియమించామన్నారు. ఈ బందోబస్తు విధుల్లో మహిళా పోలీసులను, ఎన్సిసి సిబ్బంది యొక్క సేవలను కూడా వినియోగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అమ్మవారి సిరిమానోత్సవ బందోబస్తు విధులను నిర్వహించేందుకు ఇతర జిల్లాల నుండి కూడా పోలీసు అధికారులు, సిబ్బంది వస్తున్నారని జిల్లాఎస్పీ ఎం. దీపిక తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ణ శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి దేవాలయం ఎదురుగా తాత్కాలికంగా కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సిరిమాను తిరిగే ప్రాంతాలను, సిరిమాను తీసుకొని వచ్చే మార్గంలోను, ఇతర ముఖ్య కూడళ్ళలోను సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందికి కూడా బాడీ వార్న్ కెమెరాలను ధరింపజేస్తున్నామన్నారు. భద్రతను నిరంతరం పర్యవేక్షించే విధంగా డ్రోన్కెమెరాలు కూడా వినియోగిస్తున్నామన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన పెద్ద టివిలకు బందోబస్తులో పోలీసులు ధరించిన బాడీ వార్న్ కెమెరాలను, సిసి కెమెరాలను మరియు డ్రోన్ కెమెరాలను అనుసంధానం చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఏర్పాటు చేసి, భద్రతను పర్యవేక్షిస్తామన్నారు.రూఫ్ టాప్లు ఏర్పాట్లు సిరిమాను తిరిగే మార్గంలో ముందుగా గుర్తించిన 30 ప్రాంతాల్లో రూఫ్ టాప్లలో పోలీసులను నియమించి, నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇక్కడ విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది బైనాక్యులర్స్ తో సిరిమాను తిరిగే ప్రాంతాలను పరిశీలిస్తూ, అవసరమైన సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ రూంకు తెలియజేసి, పోలీసులను అప్రమత్తం చేస్తారన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక క్రైం బృందాలు నేరాలను నియం త్రించేందుకు నేరస్థులను గుర్తించుటలోఅనుభవజ్ఞులైన 200మంది క్రైం సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ బృందాలు ఆలయం, రద్దీ ప్రాంతాల్లో మఫ్టీలో తిరుగుతూ జేబు దొంగతనాలు, గొలుసు దొంగతనాలు జరగకుండా చర్యలు చేపడతారన్నారు.బాంబ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీల్లు అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించేందుకు పోలీసు జాగిలాలతోపాటు, ప్రత్యేక బాంబ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దింపుతున్నామన్నారు. ఈ బృందాలు ఆలయాలు, బస్టాండు, రైల్వే స్టేషను మరియు ఇతర రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు చేపడతారు. సిద్ధంగా మరో ఏడు ప్రత్యేక బృందాల్లుఅత్యవసర సమయాల్లో తక్షణమే స్పందించేందుకుగాను ఎడు ప్రత్యేక పోలీసు బృందాలను కమాండ్ కంట్రోల్ వద్ద సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. ఈ సిబ్బంది ఎక్కడ ఏ అత్యవసర పరిస్థితి ఎదురైనా, వేరే పోలీసు సిబ్బంది కోసం వేచి చూడకుండా వీరిని వినియోగి స్తామన్నారు. వాహనాల పార్కింగు ప్రాంతాల్లు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని, అధికారులను కేటాయించి, పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపడతామన్నారు. వాహనాల పార్కింగుకు అయోధ్య మైదానం, రాజీవ్ స్టేడియం, రామానాయుడు రోడ్డు, పెద్దచెరువు గట్టు, ఐ కోనేరు గట్టు, పోర్టు సిటీ స్కూల్ రోడ్డు, ఎస్విఎన్ నగర్ రోడ్డు, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ నుండి బాలాజీ జంక్షన్ వరకూ గల రింగు రోడ్డు ప్రాంతాల్లో ప్రజలు వాహనాలను పార్కింగు చేసుకొనేందుకు స్థలాలను ఏర్పాటు చేసామన్నారు. అదే విధంగా విఐపిల వాహనాల పార్కింగుకు బంకులదిబ్బ, టిటిడి కళ్యాణ మండపం, గురజాడ కళాక్షేత్రం, కోట ప్రాంతాల్లో పార్కింగు స్థలాలను ఏర్పాటు చేసామన్నారు. ప్రజలకు సూచనలు చేసేందుకు, సమాచారాన్ని అందించేందుకు వాహనాలకు పబ్లిక్ అడ్రసింగు సిస్టమ్సును ఏర్పాటు చేసామన్నారు. సిరిమానోత్సవం రోజున (11న) వాహనాలను (పోర్ వీలర్లు) విజయనగరం పట్టణ లోపలకు అనుమతించని ప్రదేశాలు 1) ఎంఆర్ కాలేజీ జంక్షన్, 2) కెపి టెంపుల్, 3) గంటస్థంబం 4) ట్యాక్సీ స్టాండు, 5) శివాలయం వీధి, 6) ఘోషా ఆసుపత్రి, 7)గుమ్చి రోడ్డు, 8) సింహాచలం మేడ, 9) సత్యా లాడ్జి ప్రాంతాల వద్ద వాహనాలకు లోనికి ప్రవేశించేందుకు అనుమతి ఉండదన్నారు.

సిరిమానోత్సవం రోజున (11న) విజయనగరం పట్టణ లోపల ప్రాంతాల్లో డైవర్షన్ణ

పట్టణంలోని వాహనాలను సిఎంఆర్ జంక్షన్, గూడ్సు షెడ్ మీదుగా పట్టణం బయటకు వెళ్ళవచ్చును . బాలాజీ జంక్షన్, రామానాయుడు రోడ్డు, సిఎంఆర్జంక్షన్, గూడ్సు షెడ్ మీదుగా పట్టణం వెలుపలకు వెళ్ళవచ్చును. ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, బాలాజీ జంక్షన్, ఆర్టీసి కాంప్లెక్స్, ఎత్తుబ్రిడ్జి మీదుగా పట్టణం వెలుపులకు వెళ్ళవచ్చును. కొత్తపేట జంక్షన్, దాసన్నపేట, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, ధర్మపురి రోడ్డు మీదుగా పట్టణం వెలుపులకు వెళ్లేందుకు వాహనాలను అనుమతిస్తామన్నారు. జె.ఎన్.టి.యూ., కలెక్టరాఫీసు, ఆర్ అండ్ బి జంక్షన్, ఎత్తు బ్రిడ్జ్, ప్రదీప్నగర్ మీదుగా పట్టణం వెలుపులకు వాహనాలను అనుమతిస్తామన్నారు. ప్రదీప్నగర్ జంక్షన్, ధర్మపురి రోడ్డు, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, దాసన్నపేట మీదుగా బయటకు అనుమతిస్తామన్నారు. సిరిమానోత్సవం రోజు సిరిమాను తిరుగే మార్గంలో సిరిమానోత్సవం రోజు సిరిమాను తిరుగే మార్గంలో అనుసందాన రోడ్డుల వద్ద బారికేట్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఎటువంటి తోపులాటలు మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సిరిమాను తిలకించే విధంగా అనుసందాన రోడ్లులో బాక్సు సిస్టమ్ను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. కమ్యూనికేషన్ణ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకొనేందుకు 200 వైర్లెస్ సెట్లను వినియోగిస్తున్నామన్నారు. అదే విధంగా ప్రజలకు సూచనలు చేసేందుకు అన్ని ముఖ్య కూడళ్ళలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్సలను కూడా ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు సేవాదళ్ భక్తులకు సహాయ, సహకారాలు అందించేందుకు పోలీసు సేవాదళ్ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసుశాఖకు ప్రజలంతా సహకరించాలి. శ్రీ పైడి తల్లమ్మ వారి పండగను సద్భువ భక్తి వాతావరణంలో, శాంతియుతంగా నిర్వ హించేందుకు ప్రజలంతా పోలీసుశాఖకు సహకరించాలని, పోలీసుల సహాయాన్ని పొందాల్సిన వారు దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన తాత్కాలిక పోలీసు కంట్రోల్ రూంకు సంప్రదించవచ్చునని, అదే విధంగా ఏదైనా సమాచారాన్ని వారికి అందించవచ్చు నని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపిఎస్., తెలియజేశారు.

# పల్లె పల్లెకు అభివృద్ధి - గడప గడపకు మన ప్రభుత్వం

- గిరిజన గ్రామాల్లో చెక్కుచెదరని అభిమానం
- అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి యువ సీఎం జగన్ కృషి
- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు





దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : నాన్న గారి ఆశయాలు చెక్కు చెదరకుండా అంతకు మించి అన్ని రంగాల్లో ఉన్న ప్రజల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలం లోని చింతలపూడి సచివాలయం తామరబ్బ , చింతలపూడి పంచాయతీ పరిధిలో బల్లిపురం,వీరభద్రునిపేట, సమ్మేద గ్రామాలలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల జెడ్పీటీసీ కర్రి సత్యం ,ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావుతో కలిసి ముందుగా అభయ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి పేద ప్రజలు సమస్యలను తెలుసుకుని స్వయంగా ఆయనే పేపరుపై రాసుకున్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఈ గ్రామానికి ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. నాడు-నేడులో ఆధునీకరణ పనులు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలు ప్రారంభం చేస్తూ ఇంకా కొన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసే దశలో ఉన్నాయన్నారు. ఇంకా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అత్యవసరంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు కోరకు మరో ఇరవై లక్షలు రూపాయలు,జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందిచుటకు దాదాపుగా రెండు పంచాయతీలకు మూడు కోట్ల ముప్పై లక్షల రూపాయలు నిధులు మంజూరుచేసి తక్షణం పనులు జరిపించడానికి సంబంధిత అధికార్లుకు అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, తామరబ్బ గ్రామ సర్పంచ్ టోకూరు రాజబాబు(రామకృష్ణ), చింతలపూడి సర్పంచ్ దొమ్మంగి బొడెమ్మ , ఎంపీటీసీ బండి గౌరమ్మ, తామరబ్బ ఉప సర్పంచ్ గుమ్మడాపు మహేష్ , చింతలపూడి ఉప సర్పంచ్ గలేరి గంగరాజు , తామరబ్బ మాజీ సర్పంచ్ మూలగుమ్మి అప్పన్నదొర, చింతలపూడి మాజీ సర్పంచ్ కోరాపు ఈశ్వరరావు , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వరదపురెడ్డి సన్యాసి నాయుడు (లలితా నాయుడు)

స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, కోపరేటివ్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజాపోరుతో వైసీపీ ప్రభుత్వానికి వణుకు..

**ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు.. బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు..**



అల్లూరిజిల్లా. విజయభాను.పాడేరు : భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో నిర్వహించిన ప్రజాపోరు సభలతో రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు ప్రారంభమైందని భాజాపా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రెండు వారాలుగా రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో ప్రజాపోరు వీధి సభలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ప్రజాపోరు సభలు ఆదివారంతో పూర్తయ్యాయి. ఈ సందర్భంగా కురుసా ఉమామహేశ్వరరావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో నిర్వహించిన ప్రజాపోరు సభలకు మద్దతిచ్చిన ప్రజలకు ముందుగా కురుసా ఉమామహేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపోరు సభల ద్వారా వైకాపా ప్రభుత్వం 3 ఏళ్లుగా రాష్ట్రంలో చేస్తున్న అవినీతి, అరాచక, అసమర్థ, ప్రజావ్యతిరేక పాలనను భాజపా క్షేత్రస్థాయిలో నిలదీసిందన్నారు. కుటుంబ, కుల రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా భాజపా పోరు సల్పిందన్నారు. 25 పార్లమెంటు నియోజకవర్గాల్లోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగిన ప్రజాపోరు సభల్లో మొత్తం 7 వేల సభలు జరిగాయని అన్నారు. ఈ సభలకు ప్రజల నుంచి భారీ ఆదరణ లభించిందని చెప్పారు. నిరుద్యోగులు సభలకు విశేషంగా తరలివచ్చి తమ గోడును భాజపా నాయకుల ముందు వెళ్లబోసుకున్నారన్నారు.ఈ ప్రజాపోరు సభల ద్వారా వివిధ వర్గాలకు చెందిన అన్యాయం, సమస్యలను భాజపా గుర్తించడం జరిగిందన్నారు. రైతాంగానికి గిట్టుబాటుధర కల్పించకపోవడంతో పాటు, పంటల బీమా సకాలంలో చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. పేదలకు 25 లక్షల ఇళ్లిస్తే వాటిని కట్టే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి లేదు. ఇక నిర్మించిన ఇళ్లను ఇవ్వడం లేదని లబ్దిదారులు ఆగ్రహంతో ఉన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపుచేయకపోవడం, పన్నులు పెంచడంతో ఆర్థిక భారం పడి ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉద్యోగాల భర్తీ జరగక, స్వయం ఉపాధికి అవకాశాలు ఇవ్వక యువత మండిపడుతున్నారు.

స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వక, కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించడంతో గ్రామీణాభివృద్ధి జరగక స్థానిక సంస్థలు సమస్యల పాలయ్యాయి. అవసరాల కోసం దరఖాస్తులు చేసినా జీపీఎఫ్ నుంచి డబ్బు ఇవ్వకపోవడం, పాత పెన్షన్ విధానం అమలు హామీని నెరవేర్చకపోవడంతో ప్రభుత్వోద్యోగులు కోపంతో ఉన్నారు. ప్రజాపోరు సభల్లో వెల్లువెత్తిన ప్రజాగ్రహ మంటల సెగ ప్రభుత్వానికి తగిలింది.

ప్రజల నుంచి లభించిన ఈ అద్వితీయ మద్దతుతో భాజపా ప్రజల తరుపున నిరంతరం ఉద్యమమిస్తామని విష్ణువర్ధనరెడ్డి హామీ ఇచ్చారు. ప్రజాపోరు సభలు నిర్వహించేలా అవకాశం కల్పించిన భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోమువీర్రాజు రాష్ట్ర ప్రజా పోరు ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి కి, రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాపోరు సభల్లో పాల్గొని విజయవంతం చేసిన భాజపా నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక పోస్టర్ ఆవిష్కరణ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం అధ్యక్షులు పి రామకృష్ణ అధ్యక్షతన సంఘం రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సన్యాసినాయుడు పర్యవేక్షణలో బీసీ సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కొణతాల వెంకట శ్రీనివాస్ అలాగే అతిథులుగా ఆల్ ఇండియా వివిధ రాష్ట్రాల పెన్షనర్స్ ఫెడరేషన్ నేషనల్ వైస్ చైర్మన్ టి గోపాలకృష్ణ సంగం అదనపు ప్రధాన కార్యదర్శి కోటా రమేష్ ఆఫీస్ ఇంచార్జ్ కే కాత్యాయని పాల్గొన్నారు. ముందుగా సంఘం సభ్యులందరికీ ఉచిత ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి భీమిలి సంబంధించిన కార్యదర్శులు నియమకం చేస్తూ నియామక పత్రం అందజేశారు. సంఘం నిర్వహణ సౌలభ్యం కొరకు ఏర్పాటుచేసిన ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక యొక్క పోస్టర్ ఆవిష్కరణ చేస్తూ విశాఖ రాజధాని కావాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కొణతాల వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ మా యొక్క సంఘం ఉత్త రాంధ్ర జిల్లాలో చాలా ప్రతి ష్టంగా ఉందని ప్రతి నియోజక వర్గం లోని ఆయా నియోజక వర్గ అధ్యక్షులు ఆ నియోజక వర్గంలో ఉన్న సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉండడం వల్ల ముఖ్యంగా ఈ ఉత్త రాంధ్రలోనే సుమారు 60 శాతం పైగా బీసీలు ఉండడం చేత ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మా సంఘం కృషి చేస్తుందని అందులో భాగం గానే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదికని స్థాపించడం జరిగిందని అక్టోబర్ రెండో తేదీ మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లాలో ఎన్జీవోస్ హోమ్ లో ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక పోస్ట్ ఆవిష్కరణ జరిగిందని అందులో భాగంగా ఈరోజు విశాఖపట్నం జిల్లాలో భీమిలి నియోజకవర్గం లో రాజధాని కావాలంటే పనిచేయడానికి ముందుకు వస్తున్న ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందని త్వరలోనే విజయనగరం జిల్లాలో కూడా ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక పోస్టర్ను ఆవిష్కరిస్తామని మూడు జిల్లాల సంబంధించిన సంఘం సభ్యులను అనుభవం ఉండి ఆసక్తిగల వ్యక్తులను ఈ కోర్ కమిటీలో సభ్యులుగా తీసుకుంటున్నామని ఇప్పటికే అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ఈ ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదికకు సలహా సంఘం చైర్మన్ గా రిటైర్డ్ జడ్జి బొడ్డేపల్లి రామారావుని నియమించుకున్నామని విశాఖపట్నం రాజధాని కొరకు మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు ఫన్షనర్స్ అసోసియేషన్ నేషనల్ వైస్ చైర్మన్ టి గోపాలకృష్ణ మాట్లాడుతూ విశాఖపట్నం రాజధాని వస్తే యువతకు ఎంతో మేలు జరుగుతుందని కాబట్టి మన ఈ ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధన వేదిక ద్వారా యువతకు వాటి యొక్క ఆవశ్యకత తెలియజేయాలని ప్రజల్లో కూడా చైతన్యం రావాలని కోరుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రిటైర్డ్ ప్రభుత్వా టీచర్స్ ఆనందరావు భీమారావు శివ సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద స్థాయికి చేరిన రైవాడ నీటిమట్టం

**- అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు**



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని రైవాడ జలాశయం నీట మట్టం ప్రమాదస్థాయికి చేరుకుంది. జలాశయం అత్యధిక నీటి మట్టం 114 మీటర్లు కాగా గురువారం సాయంత్రానికి 113.45 మీటర్ల కు చేరుకుంది. జలాశయంలో వరద నీరు ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున శారదా నదిలోకి వరద నీటిని విడుదల చేసే అవకాశం ఉందని జలా శయం ఏఈ ఆర్.సత్యం నాయుడు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలోకి మూడు వేలకు పైగా వరద నీరు వచ్చి చేరుతుందని ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మరింత వరద ఉధృతి పెరగ వచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 1500 క్యూసెక్కుల నీటిని శారదా నదిలోకి విడుదల అవుతుం దని, 100 క్యూసెక్కులు నీరు ఎడమ కాలువకు, 50 క్యూసెక్కుల నీరు జీవీఎంసీకు విడుదల అవుతున్న సంగతి తెలిసిందే. వరద ప్రవాహం పెరిగిన దాన్నిబట్టి జలాశయం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# లక్కీ లాటరీలో విజేతలకు బహుమతులు అందజేత



పరవాడ, (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా యంగ్ మెన్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన లక్కీ లాటరీ డ్రా నీ గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు సమక్షంలో డ్రా తీసి విజేతలుకు బహుమతులును అందజేసారు.. ఈ లక్కీ లాటరీ డ్రాలో 1వ బహుమతి - ఎల్ఈడి టీవీ కే కుమార్ (పరవాడ జంక్షన్ - బిర్యాని సెంటర్),2వ బహుమతి - రిఫ్రిజిరేటర్ బండారు రామారావు(పరవాడ బీసీ కాలనీ) 3వ బహుమతి - వాషింగ్ మిషన్ బీబీవీ ఉమామహేశ్వరి (గాజువాక) 4వ బహుమతి - సైకిల్ పైలా నాయుడు (పరవాడ ఎర్రబంద వీధి),5వ బహుమతి- వెట్ గ్రైండర్ జి ఏ రావు (గోపాల పట్నం),6వ బహుమతి- గ్యాస్ స్టవ్, బండారు లక్ష్మి (పరవాడ బీసీ కాలనీ), 7వ బహుమతి - రైస్ కుక్కర్ శ్రీ సాయి దుర్గ (వెన్నెల పాలెం),8వ బహుమతి - మిక్సీ కోనేటి వినయ్ సన్ ఆఫ్ శీను (పరవాడ చుక్కావారి వీధి),9వ బహుమతి - డిన్నర్ సెట్ బి రమేష్ (వెన్నెల పాలెం),10వ బహుమతి - అమ్మవారి ఫోటో చీర, జాకెట్ ,భాసేన సందీప్ కుమార్ (గాజువాక) లు విజేతలుగా నిలిచారు.వీరికి గ్రామపెద్దలు చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో...

పరవాడ మాజీ సర్పంచ్, అసోసియేషన్ వ్యవస్థాపకులు చుక్కా రాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఎన్టీపిసి కాంట్రాక్టర్ బానోత్ బలరాం, మాజీ ఉప సర్పంచ్ పోతల అప్పలనాయుడు, అసోసియేన్ ప్రెసిడెంట్ గండి ఈశ్వరరావు, రొంగలి అప్పల నాయుడు, గండి రామకృష్ణ, గండి అప్పలనాయుడు, రిటైర్డ్ ఎఇ పైల చిన్నం నాయుడు, పరవాడ జగదీశ్వరరావు, గండి వెంకట్రావు, చుక్క అప్పల నాయుడు, పిల్లా జగదీష్, బొడ్డు శ్రీనివాసరావు, గండి సురేష్, గండి రాఘవ, బొడ్డు అచ్చం నాయుడు, కసిరెడ్డి అప్పల రాజు, కర్రీ అప్పలనాయుడు, ద్వారపూడి శ్రీనివాసరావు, బొడ్డు శ్రీధర్, పయిల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఈనాడు విలేఖరి కోటిబాబుకు పరామర్శ



విలేఖరి కోటి బాబును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : నిరంతరం శ్రమించే గుణంతో, ప్రజలకు సమాచారాన్ని ఇచ్చే పనిలో ఉంటున్న విలేకరులు ప్రమాదాలకు గురి కావడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం మాకవరపాలెం మండలం ఈనాడు విలేఖరి కోటి బాబు ఇంటికి వెళ్లి పరామర్శించారు. గతంలో ఈయనకు ప్రమాదవశాత్తు కాలుకు దెబ్బ తగిలిందని ఆయన లేటుగా తెలుసుకున్నానని విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు ఎంపీటీసీ రుత్తల సర్వం ఎంపీపీ రుత్తల సత్యనారాయణ పలువురు వైసిపి నాయకులు ఉన్నారు. జాప్ యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా నర్సీపట్నం గౌరవ అధ్యక్షులు ఎం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరహాల గెడ్డలో ఇద్దరు గల్లంతు

శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం జిల్లాలోని పలాస మండలం కంబిరిగాం వరహాల గెడ్డలో కేదారిపురం గ్రామానికి చెందిన పాడి శంకర్, బోడసింగి కూర్మారావు గల్లంతయ్యారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరహాల గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ క్రమంలో వీరు స్నానాలకు దిగగా వరద ప్రవాహానికి ఒక్కసారిగా కొట్టుకుపోయారు. అక్కడ ఉన్న గ్రామస్తులు, తోటి స్నేహితులు వారిని కాపాడేందుకు ప్రయ త్నం చేసిన ఫలించలేదు. విషయం తెలుసుకున్న కాశీబుగ్గ సిఐ శంకర్రావు, పలాస తహశీల్దార్ ఎల్.మధు సూదన్‌రావు గెడ్డ వద్దకు చేరుకున్నారు. జరిగిన ఘటనను స్థానికులకు అడిగి తెలుసుకున్నారు. గజా ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# ఎముక పుష్టిగా.. !



శరీరాన్ని నిలబెట్టేవి ఎముకలే. ఇవి బలంగా ఉంటేనే నిటారుగా నిలుస్తాం. ఎంత దూరమైనా వేగంగా నడిచేస్తాం. పెద్ద బరువులనైనా అలవోకగా ఎత్తేస్తాం. అదే ఎముకలు బలహీనపడితే? లోపలంతా చెదలు పట్టినట్టుగా బోలుబోలుగా అయిపోతే? చిన్నపాటి కుదుపులకే పుటుక్కున విరిగిపోతాయి. సరిగా అతుక్కోవు కూడా. ఆస్టియోపోరోసిస్ ఇలాంటి చిక్కులే తెచ్చిపెడుతుంది.

ఆస్టియోపోరోసిస్ అదృశ్య సమస్య. తొలిసారి ఎముక విరిగేంతవరకూ ఎలాంటి లక్షణాలూ కనిపించవు. దీని మూలంగా మనదేశంలో ఏటా సుమారు కోటి మంది ఎముకలు విరిగిపోయి బాధపడుతున్నారు! ఇంతకీ ఆస్టియోపోరోసిస్ అంటే ఏంటి? ఒక్క మాటలో చెప్పాలంటే ఎముకలు గుల్లబారటం. ఎముకల చేవ తగ్గిపోయి, దృఢత్వం కోల్పోయి.. బోలుబోలుగా బలహీనంగా అయిపోవటం. దీనికి మూలం ఎముక కణజాలం సాంద్రత తగ్గుముఖం పట్టటం. దీని బారినపడ్డవారిలో మామూలుగా కిందపడినా పుటుక్కున ఎముకలు విరిగిపోతుంటాయి. కొందరిలో దగ్గు, తుమ్ము, హఠాత్తుగా పక్కలకు తిరగటం వంటి వాటితో తలెత్తే కుదుపులనూ ఎముకలు తట్టుకోలేవు. అంత బలహీనంగా మారిపోతాయి. ఆస్టియోపోరోసిస్‌లో తరచూ తుంటి, మణికట్టు, వెన్నెముక వంటివి విరగటం చూస్తుంటాం. అందుకే దీనిపై అవగాహన కలిగుండటం అవసరం.

**ముప్పును ఇలా అంచనా వేసుకోండి..**

ఎముకలు గుల్లబారటం వయసుతో ముడిపడిన సమస్య. దీనికి రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి. వీటిని అంచనా వేయటం ద్వారా ముప్పును అంచనా వేసుకోవచ్చు.

**- అరవై ఏళ్లు దాటాయా?**

వయసుతో పాటు ఎముకలు గుల్లబారే ముప్పూ పెరుగుతూ వస్తుంది. ఇతత్రా జబ్బుల వంటి ముప్పు కారకాలేవీ లేకపోయినా 60 ఏళ్లు పైబడ్డ మహిళలకు, 70 ఏళ్లు పైబడ్డ పురుషులకు దీని ముప్పు మరింత ఎక్కువ. 65 ఏళ్లు దాటిన మహిళల్లో దాదాపు 85% మంది ఎముకలు గుల్లబారటంతో బాధపడుతున్నారని అంచనా. దీంతో తుంటి ఎముక విరిగిపోయి, చికిత్స తీసుకున్నా కూడా మహిళల్లో 10-20% మంది తొలి ఏడాదిలోనే మృత్యువాత పడుతున్నారు. ఏడాది కన్నా ఎక్కువకాలం జీవించినా 50% మంది పూర్తిగా మంచానికే పరిమితమైపోతున్నారు. అందుకే వృద్ధులు ఎముకల దృఢత్వాన్ని తరచూ పరీక్షించుకోవటం మంచిది.

**- 50 ఏళ్లు దాటాక ఎముక ఎప్పుడైనా విరిగిందా?**

కిందపడినప్పుడు మామూలు గాయమైనా కూడా ఎముక విరిగినట్టయితే ఎముకలు గుల్లబారటానికి సంకేతం కావొచ్చు. ఒకసారి ఎముక విరిగితే మరోసారి విరిగే ముప్పు పెరుగుతుంది. వచ్చే రెండేళ్లలో మరోసారి ఎముక విరిగే ప్రమాదముంటుంది.

**- బరువు తక్కువగా ఉన్నారా?**

శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) 19 కన్నా తక్కువగా ఉన్నట్టయితే ఎముకలు గుల్లబారే ముప్పు పొంచి ఉన్నట్టే. ఉండాల్సిన దాని కన్నా బరువు తగ్గినట్టయితే చిన్నవయసు స్త్రీలల్లోనూ నెలసరి నిలిచిపోయినవారిలో మాదిరిగా ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయులు పడిపోతాయి. ఇది ఎముకలు గుల్లబారటానికి దారితీస్తుంది. బలహీనంగా ఉన్నవారికి ఎముకలు విరిగిపోయే అవకాశమూ ఎక్కువే.

**- పొడవు తగ్గారా?**

40 ఏళ్లు దాటిన తర్వాత కురచగా అయిపోవటం మరో సూచన. ఎవరైనా 1.5 అంగుళాలకు మించి పొడవు తగ్గితే జాగ్రత్త పడాల్సిందే. దీనికి మూలం వెన్నెముక బలహీన పడినచోట నలిగిపోయి, పగుళ్లు పడటం. ఇందులో కొన్నిసార్లు నొప్పేమీ ఉండకపోవచ్చు. చాలామందికి ఆ విషయమే తెలియకపోవచ్చు.

- తల్లిదండ్రుల్లో ఎవరికైనా తుంటి విరిగిందా?

ఎముకలు గుల్లబారే స్వభావం కొందరికి తల్లిదండ్రుల నుంచీ సంక్రమిస్తుంటుంది. అందువల్ల తల్లిదండ్రుల్లో ఎవరికైనా ఎముకలు గుల్లబారటం, మెడ బాగా ముందుకు వంగిపోవటం, తుంటి విరగటం వంటి సమస్యలున్నట్టు గుర్తిస్తే మరింత జాగ్రత్త అవసరం. ఇలాంటి వారి సంతానానికి ఎముకలు గుల్లబారే ముప్పు ఎక్కువ.

**- జబ్బులేవైనా ఉన్నాయా?**

కీళ్లవాతం, ప్రొస్టేట్ లేదా రొమ్ముక్యాన్సర్, మధుమేహం, దీర్ఘకాల కిడ్నీ జబ్బు, థైరాయిడ్ సమస్యలు, సీవోపీడీ, టెస్టోస్టిరాన్ స్థాయులు తగ్గటం, త్వరగా నెలసరి నిలిచిపోవటం, అండాశయాలు తొలగించాల్సి రావటం, దీర్ఘకాలం కదల్లేని స్థితిలో ఉండటం, హెచ్ఐవీ, పేగుల్లో పూత, సిలియాక్ డిసీజ్ వంటి జీర్ణకోశ సమస్యలు.. ఇలాంటివన్నీ ఎముకలు గుల్లబారే ముప్పు పెరగటానికి దోహదం చేస్తాయి. వీటిల్లో కొన్ని జబ్బులు తూలి పడిపోయే ముప్పును పెంచుతూ, ఎముకలు విరగటానికి దారితీస్తాయి.

**- మందులేవైనా వేసుకుంటున్నారా?**

వాపు ప్రక్రియను తగ్గించటానికిచ్చే స్టిరాయిడ్లు, రొమ్ముక్యాన్సర్ చికిత్సలో వాడే అరోమటేజ్ ఇన్‌హిబిటార్లు, ప్రొస్టేట్ క్యాన్సర్ బాధితుల్లో సెక్స్ హార్మోన్ల మోతాదులు తగ్గటానికి చేసే చికిత్స, మధుమేహులు వేసుకునే థియాజోలిడినెడయోన్లు, అవయవ మార్పిడి చేసినవారికిచ్చే రోగనిరోధకశక్తిని అణచిపెట్టే మందులు, కొన్ని కుంగుబాటు మందులు, కొన్నిరకాల మూర్ఛ మందులు సైతం ఎముకలు గుల్లబారే ముప్పును పెంచొచ్చు. వీటిని దీర్ఘకాలంగా వాడేవారిలో ఎముక క్షీణించే వేగం పెరగొచ్చు.

**- పొగ, మద్యం అలవాట్లున్నాయా?**

అతిగా మద్యం తాగటం ఎముకలపై విపరీత ప్రభావం చూపుతుంది. మద్యం మత్తులో తరచూ తూలి పడిపోవటం మూలంగానూ ఎముకలు విరగొచ్చు. సిగరెట్లు, బీడీలు, చుట్టల వంటివి తాగటమూ ఎముకలు గుల్లబారే ముప్పును పెంచుతాయి.

**నివారణ మార్గముంది**

ఎముకలు బలహీనపడటం ఉన్నట్టుండి మీద పడేది కాదు. దీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తుంది. ముందుగా మేల్కొంటే ఆస్టియోపోరోసిస్ ముప్పును తగ్గించుకోవచ్చు. ఎముకలు దృఢంగా ఉండేలా చూసుకోవచ్చు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం ముఖ్యం. బరువులు ఎత్తే, కండరాలను బలోపేతం చేసే, శరీర నియంత్రణకు తోడ్పడే వ్యాయామాలు మేలు చేస్తాయి. ఎముకల ఆరోగ్యానికి క్యాల్షియం, విటమిన్ డి, ప్రొటీన్ అత్యవసరం. పాలు, పెరుగు, మజ్జిగ వంటి వాటితో క్యాల్షియం లభిస్తుంది. రోజూ కాసేపు ఒంటికి ఎండ తగిలేలా చూసుకుంటే విటమిన్ డిని పొందొచ్చు. బరువు అదుపులో ఉంచుకోవటం మంచిది. అలాగే మద్యం అతిగా తాగకుండా చూసుకోవాలి. పొగ అలవాటుంటే వెంటనే మానెయ్యాలి. ఎముకలు గుల్లబారటానికి దోహదం చేసే కారకాలను గుర్తిస్తే డాక్టర్ల దృష్టికి తీసుకెళ్లాలి. ముఖ్యంగా గతంలో ఎముకలు విరగటం, జబ్బులు, వేసుకునే మందుల గురించి వివరించాలి. అవసరమైతే ఎముక సాంద్రతను తెలిపే డెక్సా స్కాన్ పరీక్ష చేయించుకోవాలి. ఆస్టియోపోరోసిస్ ఉన్నట్టు నిర్ధారణ అయితే కనీసం 2-3 సంవత్సరాల పాటు చికిత్స తీసుకోవాలి.

# ఉల్లాసంతో వృద్ధాప్యం దూరం

***నేటి బాలలే రేపటి పౌరులు. అలాగే నేటి పౌరులే రేపటి పెద్దలు, వృద్ధులు! మనం విస్మరించటానికి వీల్లేని జీవన సత్యం ఇది. వయసును ఆపలేంగానీ వయసుతో పాటు మొదలయ్యే రకరకాల వ్యాధుల నుంచి.. ఆ బాధల నుంచి తప్పించుకోవటం మాత్రం చాలా వరకూ మన చేతులో ఉన్న వ్యవహారమే. చాలామంది ముసలితనంలో జబ్బులు సహజమని నమ్ముతుంటారుగానీ నిజానికి యుక్తవయసు నుంచే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూ.***



ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకుంటే మలివయసు కూడా చక్కటి ఆరోగ్యంతో ఎంతో ఆహ్లాదంగా, హాయిగా గడచిపోతుంది. అందుకే యుక్తవయసులో చక్కటి జీవన సరళిని అలవరచు కోవటమంటే ఒక రకంగా మలివయసుకు మనం చేసే 'జీవిత బీమా' అది. అలాగే మలివయసుకు వచ్చేసరికి చాలామంది 'ఈ వయసులో వ్యాధులు సహజమే' అనుకుంటారు గానీ అది సరికాదు. నేడు మనకు అందుబాటులో ఉన్న వైద్య పరిజ్ఞానం, సదుపాయాలతో ఏ వయసులోనైనా వ్యాధులతో ఇక్కట్లు పడాల్సిన అవసరం లేదు. దీనికి కావాల్సిందల్లా.. కాస్త ముందుగా మేల్కొనటం. అందుకే మలివయసులో తరచుగా పలకరించే సమస్యలేమిటో, వీటికి నేటి వైద్యరంగం అందించే వివరాలేమిటో క్లుప్తంగా చూద్దాం.

**మోకాళ్ల నొప్పులు:** ఒక వయసుకు వచ్చే సరికి ఎంతోమందికి జీవితంలో నరకం చూపిస్తున్న పెద్ద సమస్య మోకాళ్ల నొప్పులు. దీనికి ప్రధానంగా మోకాలిలోని కీలు,ఎముకలు, వాటి మధ్య కదలికలు మృదువుగా ఉండేలా చూస్తుండే సున్నితమైన మృదులాస్థి పొరలు అరిగిపోవటం ముఖ్యకారణం. 55-60 ఏళ్ల వయసు తర్వాత దాదాపుగా సగానికి సగం మంది ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య ఇది. తీవ్రమైన మోకాళ్ల నొప్పి వల్ల నడక నరకంగా తయారై కదల్లేకపోతుంటారు. దీనివల్ల శారీరక శ్రమ తగ్గి మరింత బరువు పెరగుతారు. బరువు పెరిగినకొద్దీ మోకాళ్ల నొప్పులు మరింత సతాయిస్తాయి. ఇలా ఇదో విషవలయంగా తయారవుతుంది. అందుకని పెద్దవయసులో సాధ్యమైనంత వరకూ బరువు పెరగకుండా చూసుకోవటం మంచిది.

అలాగే బరువు ఎక్కువగా ఉంటే తగ్గాలి. బరువు తగ్గితే మోకాళ్లు అరిగిపోయే ముప్పు కూడా తగ్గుతోందని 'ఫ్రేమింగ్‌హ్యామ్ ఆస్టియో ఆర్థ్రైటిస్' అధ్యయనంలో స్పష్టంగా గుర్తించారు. కొద్దిగా మోకాళ్ల నొప్పులున్నా కదలికలు మానెయ్యకూడదు, రోజువారీ ఓ మోస్తరు నడక, వ్యాయామాలు కొనసాగించాలి. ఇప్పుడు మోకాళ్ల నొప్పులకు మంచి చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. వైద్యులను సంప్రదిస్తే పరీక్షలు చేసి, సమస్య ఏ స్థాయిలో ఉంది, దీనికి ఏం చెయ్యొచ్చన్నది వివరిస్తారు. యుక్తవయసు నుంచీ చక్కటి వ్యాయామాలు చేస్తుండటం వల్ల చాలా వరకూ ఈ సమస్య దరిజేరకుండా చూసుకోవచ్చు. ఎప్పుడో వారాంతాల్లో ఒక్కసారిగా, విపరీతంగా వ్యాయామం చెయ్యటం కాకుండా.. రోజూ విడవకుండా, నిలకడగా నడక వంటి వ్యాయామాలు చెయ్యటం వల్ల మోకీలు చుట్టూ ఉండే కండరాలు బాగా బలపడతాయి. దానివల్ల భారం మొత్తం కీలే మొయ్యాల్సిన పరిస్థితి ఉండదు. ఫలితంగా కీలు అరుగుదలా తగ్గుతుంది. ఎక్కువగా గొంతికూర్చోకుండా ఉండటం, ఎత్తు మడమ చెప్పులు (హైహీల్స్) వాడకుండా ఉండటం కూడా మోకీళ్లకు మంచిది.

**ఎముకలు విరగటం:** యవ్వనంలో తెలియకుండా తిరిగేస్తాం కానీ ఒక వయసుకు వచ్చేసరికి ఎముక క్షీణత ఎక్కువగా ఉంటుంది. 45-50 ఏళ్లు దాటిన వారిలో ఎముకలు ఎండుపుల్లల్లా పెళుసుగా, బోలుగా తయారవ్వటమన్నది చాలా ఎక్కువ. ఈ ముప్పు స్త్రీలలో మరీ ఎక్కువ. దీనివల్ల చీటికీమాటికీ పడిపోవటం, ఏ చిన్న దెబ్బ తగిలినా ఎముకలు విరిగిపోవటం చాలా తరచుగా చూస్తుంటాం. పైగా ఒకసారి విరిగితే వీరిలో అంత త్వరగా అతకవు కూడా. దీంతో మొత్తానికి కదలికలు తగ్గిపోవటం, తన పని తాను చేసుకునే పరిస్థితి కూడా లేకపోవటం వంటి ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఎముక సాంద్రత తగ్గటం వల్ల వెన్నుపూసలు విరిగిపోవటం కూడా వీరిలో ఎక్కువే. అసలీ ఎముక బోలు సమస్య (ఆస్టియోపోరోసిస్) వృద్ధాప్యంలో చాలా సహజమని అంతా నమ్ముతుంటారుగానీ ఇది నిజం కాదు. ముందు నుంచీ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే దీని బారిన పడాల్సిన అసరమే లేదు. పొగ తాగకుండా ఉండటం, క్యాల్షియం దండిగా ఉండే పదార్థాలు ఎక్కువగా తీసుకోవటంఅవసరం. మన జీవక్రియలకు తగినంత క్యాల్షియం అవసరం. మన ఆహారంలో క్యాల్షియం తగినంత లేకపోతే మన శరీరం దాన్ని ఎముకల నుంచి వెనక్కి తెచ్చుకుంటుంది. దీంతో ఎముకలు బలహీనపడతాయి. అలాగే కడుపులో బిడ్డ ఎదిగేటప్పుడు, బిడ్డకు పాలిచ్చేటప్పుడు స్త్రీ శరీరం నుంచి చాలా క్యాల్షియం బిడ్డకు వెళ్లిపోతుంది. దీంతో స్త్రీలు ఆస్టియోపోరోసిస్ బారినపడే అవకాశాలు చాలా ఎక్కువ. కాబట్టి క్యాల్షియం ఎక్కువగా ఉండే పాల పదార్థాలు, ఆకుకూరలు, సోయా, గోబీ, చేపల వంటివి తీసుకోవాలి. ఈ తీసుకున్న క్యాల్షియం ఎముకలకు పట్టేందుకు వ్యాయామం చెయ్యటం కూడా అవసరం. అలాగే కాస్త ఎండలో తిరిగితే విటమిన్-డి దక్కుతుంది, ఎముక బలానికి ఇదీ ముఖ్యమే. ఒక వయసు రాగానే అందరూ వైద్యులను సంప్రదించి ఎముక సాంద్రత పరీక్ష చేయించుకుని, ఆస్టియోపోరోసిస్ ఉంటే తగు జాగ్రత్తలు, చికిత్స తీసుకోవటం అవసరం. అలాగే బాత్రూముల్లో పడిపోకుండా నేల నునుపుగా జారిపోయేలా లేకుండా చూసుకోవటం, ఇంట్లో నడిచేటప్పుడు పరిస్థితిని బట్టి నాలుగుకోళ్ల కర్ర సాయం తీసుకోవటం, తల తిప్పు, తూలు రావటం వంటి లక్షణాలు కనబడుతుంటే తక్షణం వైటద్యులకు చూపించుకుని, చికిత్స తీసుకోవటం కూడా చాలా అవసరం.

**జ్ఞాపకశక్తి లోపం:** వృద్ధాప్యంలో జ్ఞాపకశక్తి తగ్గేమాట కొంత వాస్తవమే అయినా ఇది అందరికీ రావాలనేం లేదు. ముఖ్యంగా తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనబడే అవకాశం లేకపోలేదు. వృద్ధాప్యంలో కుంగుబాటు (డిప్రెషన్) చాలా ఎక్కువ కూడా. కాబట్టి ఇలాంటివేమైనా ఉన్నాయేమో వైద్యులకు చూపించుకోవచ్చు. ఎంత వయసు వచ్చినా శరీరాన్నీ, మెదడునూ చురుకుగా ఉంచుకోవటం అవసరం. నిత్యం వ్యాయామం చెయ్యటం ఎంత అవసరమో మెదడుకు పదును పెడుతుండటం కూడా అంతే అవసరం. ఇందుకోసం ఎప్పుడూ ఏదో ఒక కొత్త పని, కొత్త విద్య నేర్చుకోవటానికి ప్రయత్నించటం, కొత్త పుస్తకాలు చదవటం, చదరంగం-పదకేళి-చిన్నచిన్న లెక్కలు చెయ్యటం వంటి పనుల్లో తలమునకలు కావటం మంచిది. సాంత్వన, ఏకాగ్రత పెంచే యోగ వంటి వాటిని ఆశ్రయించొచ్చు. ముఖ్యంగా- అల్జీమర్స్ వంటి కొన్నికొన్ని తీవ్ర సమస్యల్లో కనబడే మొదటి లక్షణం కూడా మతిమరుపే కాబట్టి దీన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు.

**మలబద్ధకం:** మలివయసు వారిని ప్రతి నిత్యం ఇబ్బందికి గురిచేసే ముఖ్యమైన సమస్య మలబద్ధకం. తగినంత శారీరక శ్రమ లేకపోవటం, దానికి తోడు సరిగా నమల లేక పీచు పదార్థాలు-కూరగాయల వంటివి బాగా తగ్గించి, నమలాల్సిన అవసరం అంతగా లేని తేలిగ్గా తినటానికి వీలైన శుద్ధి చేసిన పదార్థాలనే ఎక్కువగా తీసుకోవటం వల్ల ఈ సమస్య మరింతగా ముదురుతుంది.

# యాలకులు.. ఆరోగ్య ప్రయోజనాలు...

*లడ్డూ, పాయసం, బర్ఫీ ఎలాంటి స్వీట్ కైనా మంచి సువాసనను, రుచిని అందిస్తాయి యాలకులు. ఏ తీపిపదార్థానికైనా.. కాసిన్ని యాలకులు జోడిస్తేనే అమోఘమైన రుచి వస్తుంది. తీపి వంటకాల్లో సుగంధ ద్రవ్యంగా వాడే యాలకుల్లో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజ నాలున్నాయి. యాలకుల్లో అధిక మొత్తంలో ఉండే ఐరన్ శరీరంలోని బీపిని అదుపులో ఉంచుతుంది. క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది. భోజనం చేసిన తర్వాత యాలక్కాయ తీసుకుంటే ఈజీగా జీర్ణమవుతుంది. శరీరంలో వ్యర్థాలను తొలగించడంలో దీన్ని మించిన సుగంధ దినుసు మరొకటి లేవు. వీటిలో ఎంత సువాసన దాగి ఉందో అంతకు మించిన ఆరోగ్య రహస్యాలున్నాయి. ఇంకెందుకు ఆలస్యం యాలకుల్లో ఇమిడి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలెంటో చూడండి. ఒత్తిడి తగ్గడానికి : ఒత్తిడిని తగ్గించడంలో యాలకులు బాగా సహకరిస్తాయి. యాలకులు వేసి మరిగించిన టీ తీసుకోవడం వల్ల వెంటనే ఒత్తిడి తగ్గుతుంది. ఆరోగ్యమూ మెరుగుపడుతుంది. ఎసిడిటీ : శరీరానికి అవసరమయ్యే నూనెలు యాలకుల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎసిడిటీ బారి నుంచి కాపాడటానికి ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం చేసిన తర్వాత యాలకులు తింటే చక్కటి ప్రయోజనం ఉంటుంది. శ్వాస సంబంధిత వ్యాధులు : యాలకులు తినడం వల్ల ఊపిరితిత్తుల్లో రక్తప్రసరణ సరిగా జరిగి ఆస్తమా వంటి శ్వాస సంబంధిత సమస్యల నుంచి బయటపడవచ్చు. గుండె ఆరోగ్యానికి : యాలకుల్లో పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహకరిస్తాయి. మద్యం , ధూ మపానానికి చెక్ : కమ్మని సువాసన, రుచిని అందించే యాలకుల గింజలను తరచుగా నోట్లో వేసుకోవడం వల్ల మద్యపానం, దూమపానానికి దూరంగా ఉండవచ్చు. రోజూ తినడం అలవాటు చేసుకుంటే చెడు అలవాట్లను పక్కన పెట్టవచ్చు. బీపి : యాలకుల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు అదుపులోకి వస్తుంది. బీపీ ఉన్నవాళ్లు వీటిని తీసుకుంటూ ఉండాలి.*

## ల్యాప్‌టాప్ కొనుక్కుంటున్నారా !

ల్యాప్ టాప్ కొనాలను కునే వారు ఒకసారి ఈ సూచనలను పాటించండి. ఇంటి అవసరాలకైతే కోర్ ఐ3, కాలేజ్ చదువులకైతే కోర్ ఐ3 లేదా యూఎల్‌వీ, ఆఫీస్ పనుల నిమిత్తమైతే కోర్ ఐ5 యూఎల్‌వీ లేదా కోర్ ఐ7 యూఎల్‌వీ ప్రాసెసర్ కలిగి ఉండేటట్లు ఎంపిక చేసుకోండి. మ్యాక్, విండోస్, క్రోమ్ ఓఎస్‌పై స్పందించే ల్యాప్‌టాప్‌లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. మ్యాక్ ఓఎస్‌ను యాపిల్ ఆఫర్ చేస్తుండగా, విండోస్ ఆపరేటింగ్ సిస్టంను మైక్రోసాఫ్ట్, క్రోమ్ ఓఎస్‌ను గూగుల్ ఆఫర్ చేస్తోంది. మీ వినియోగం అలానే అభిరుచిని బట్టి నచ్చిన ఆపరేటింగ్ సిస్టంతో కూడిన ల్యాప్‌టాప్‌ను ఎంపిక చేసుకోండి. సైజ్ 13 నుంచి 14, 15 అంగుళాలు, 17 నుంచి 18 అంగుళాల స్క్రీన్ సైజు వేరియంట్లలో ల్యాప్‌టాప్‌లు లభ్యమవుతున్నాయి. వినియోగాన్నిబట్టి సైజును ఎంపిక చేసుకోవాలి. మీరు ఎంపిక చేసుకునే ల్యాప్‌టాప్‌కు సంబంధించి కీబోర్డ్, టచ్‌ప్యాడ్ పని తీరును చెక్ చేసుకోండి. ల్యాప్‌టాప్‌కు సంబంధించి ప్రాసెసర్, ర్యామ్, హార్డ్ డ్రైవ్, ఫ్లాష్ క్యాచీ, సాలిడ్ స్టేట్ డ్రైవ్, డిస్‌ప్లే రిసల్యూషన్, టచ్‌స్క్రీన్, గ్రాఫిక్స్ చిప్, డీవీడీ/బ్లూ-రే డ్రైవ్ వంటి స్పెసిఫికేషన్లు మీ అవసరాలకు తగ్గట్టుగా ఉన్నాయో లేవో చెక్ చేసుకోండి. ల్యాప్‌టాప్ మన్నికైన బ్యాటరీ బ్యాకప్‌ను కలిగి ఉండాలి. మీరు ఎంపిక చేసుకునే బ్రాండ్‌నుబట్టే ల్యాప్‌టాప్ పనితీరు ఆధారపడి ఉంటుంది. కాబట్టి ల్యాప్‌టాప్ ఎంపిక విషయంలో బ్రాండ్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ల్యాప్‌టాప్ ఇంటి అవసరాల నిమిత్తమైతే 15.6 అంగుళాల స్క్రీన్‌ను కలిగి ఉండాలి. బరువు 2.5కిలోగ్రాములు అంతకన్నా తక్కువ ఉండాలి. కాలేజ్ అవసరాల నిమిత్తమైతే 14 అంగుళాల స్క్రీన్ సైజును కలిగి ఉండాలి.

బరువు 2 కిలోలు అంతకన్నా తక్కువ.ఉండాలి. ఆఫీస్ అవసరాల నిమిత్తమైతే 13 అంగుళాల స్క్రీన్‌ను కలిగి ఉండాలి. బరువు 1.7 కిలో లు అంతకన్నా తక్కువ ఉండాలి. మల్టీ మీడియా అవసరాల నిమిత్తమైతే 15.6 అంగుళాల అంతకన్నా పెద్ద స్క్రీన్ హైడెఫినిషన్ రిసల్యూషన్‌తో ఉండాలి. బరువు 2.7కిలోలు ఉండాలి. గేమింగ్ అవసరాల నిమత్తమైతే 15.6 అంగుళాల స్క్రీన్‌ను కలిగి ఉండాలి. బరువు 2.7కిలోలు ఉండాలి.

# అక్రమ దత్తతలు, బాల్య వివాహాల కేసులును డేగ కళ్ళతో చూస్తాం

## - ఎస్సిపిసిఆర్ సభ్యునితో నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) :విశాఖ నగరంలోని పోలీసు కమిషనరేట్ పరిధిలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో అక్రమ దత్తతలు,బాల్య వివాహాల నిర్మూలన దిశలో భాగంగా కేసులు నమోదుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు విశాఖ నగర పోలీసు కమిషనర్ చిరువోలు శ్రీకాంత్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం నగర పర్యటనలో భాగంగా గురువారం పోలీసు కమిషనరేట్ ఆయన ఛాంబర్ లో శ్రీకాంత్ తో భేటీ అయ్యారు. విశాఖ నగరంలో బాలల హక్కులు,వారి పరిరక్షణలో భాగంగా ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికి వచ్చిన వివిధ విజ్ఞాపనలు,ఫిర్యాదులు తదితర అంశాలపై ఇరువురు కూలంకషంగా చర్చించారు, అనంతరం నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం తన దృష్టికి తెచ్చిన బాల్య వివాహాలు నిర్మూలన,అక్రమ దత్తతలు,పోక్సో కేసులు పైన నూటికి నూరుశాతం కేసులు నమోదు చేసేందుకు సత్వరమే చర్యలు చేపట్టి బాలల హక్కులు,వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి అండగా నిలవ నున్నట్టు చెప్పారు,ఈ మూడు వ్యవస్థలను పూర్తిగా నిర్మూలించడానికి వార్డ్ మహిళా సంరక్షణ కార్యదర్శులును నిమగ్నం చేయనున్నామని అన్నారు,వారికి తగిన శిక్షణా తరగతులు నిర్వహించ నున్నట్టు చెప్పారు,ఫిర్యాదులు అందిన వెంటనే సంభందిత వ్యక్తులు, ప్రోత్సాహకులు,మధ్య వర్తులుపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేస్తామని అన్నారు,అలాగే నగరంలో వివిధ కూడళ్ళలో సంచరించే బాల యాచకులను,వారిని ప్రోత్సహించే వారిని గుర్తించి జి.ఓ నెంబర్26 ప్రకారం వారిని నిర్మూలించేందుకు,వారికి చక్కని విద్యా బుద్దులు నేర్పేందుకు పోలీసు శాఖతో పాటు ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధుల సహకారంతో త్వరలో ముమ్మరంగా కార్యాచరణ చేపట్టనున్నట్టు చెప్పారు,

అలాగే బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించిన విధంగా నగరంలోని అన్ని పాఠశాలల కూడళ్ళలో సివిల్ డ్రెస్సుల్లో పోలీసులను,మహిళా సంరక్షణా కార్యదర్శులను ఏర్పాటు చేసి డేగ కళ్ళతో ఆడ పిల్లలను వేధించే అరాచక శక్తులు ఆటలు కట్టించేందుకు అన్ని పోలీసు స్టేషన్లకు ఆదేశాలు జారీచేస్తున్నామని అన్నారు,అవసరమైతే కేసులు నమోదు చేసి వారి భరతం పట్టేందుకు సిద్ధంగా ఉంటామని అన్నారు,దీనిలో భాగంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తో నగర పోలీసు శాఖ పాఠశాలలు,కళాశాలల్లో చట్టాలు, శిక్షలుపై అవగాహన పెంపొందిచుకునేలా భారీ ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని అన్నారు,అలాగే నగరంలో విద్యార్థులు గంజాయి,ఇతర మత్తు పదార్థాలను సేవిస్తు జీవితాలను చిద్రం చేసుకుంటున్నట్టు తమ దృష్టికి వస్తున్నాయని,ఇలాంటివి ప్రోత్సహిస్తున్న ఎంతటి వ్యక్తులనైన విడిచి పెట్టబోమని అన్నారు,అలాగే రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తమ దృష్టికి తెచ్చిన అనేక బాలల హక్కుల సంభందిత సమస్యలు,అంశాలు పరిష్కారానికి ప్రత్యేక చొరవతో ముందుకు వెళ్లనున్నామని అన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టి కొచ్చిన వివిధ బాలల హక్కుల పరిరక్షణకు సంభందిత అంశాలపై నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్ తో జరిపిన చర్చలతో శత శాతం బాలలతో పోలీసు శాఖ అండగా నిలవనుంటుండడం ఆనందంగా ఉందని సీతారాం అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు డిప్యూటీ కమిషనర్ సునీల్,జిల్లా ప్రొబేషనరీ అధికారి శరత్,సీఆర్పీఎఫ్ సైకాలజీ విభాగం ప్రధాన కార్యదర్శి సీతారామ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## - జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలని జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా నగరంలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడుతున్నందున కొండవాలు ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు ఎదురైన యెడల టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా 0891 2869106కు తెలియపరచాలని కమిషనర్ తెలిపారు. జివిఎంసి అధికారులు, సిబ్బంది నగరంలో ఉండి ఎటువంటి విపత్తులైనను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే ముందస్తు చర్యగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు ప్రాంత ప్రజలు, కొండవాలు ప్రాంత ప్రజలను కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.

గెడ్డలు, కాలువలు, లోతట్టు ప్రాంతాలు వరద సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సిరప్‌ల వాడకంతో 66 మంది చిన్నారుల మృతి..

## భారత్ కంపెనీపై డబ్ల్యూహెచ్‌వో అలర్ట్

భారత్‌లో ఓ కంపెనీ తయారు చేసిన సిరప్‌ల వల్లే గాంబియాలో 66 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఐరాస/ జెనీవా: ఆఫ్రికా దేశమైన గాంబియాలో విషాదం చోటు చేసుకొంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కోసం వాడే సిరప్‌లు వినియోగించి 66 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారు. భారత్‌లో ఓ కంపెనీ తయారు చేసిన సిరప్‌ల వల్లే ఈ మరణాలు సంభవించాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. పలువురిలో కిడ్నీలు దెబ్బతినడానికి ఈ సిరప్‌లు కారణమయ్యాయని పేర్కొంది. ఈ మందులపై ఇతర దేశాలకూ డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరిక జారీ చేసింది. గాంబియాలో మరణాలపై డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అదనోమ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌లోని మైడెన్ ఫార్మాస్యూటికల్స్ తయారు చేసిన సిరప్‌లు చిన్నారులను బలి తీసుకున్నాయని వెల్లడించారు. డబ్ల్యూహెచ్‌ఓ దీనిపై విచారణ ప్రారంభించిందని చెప్పారు. చిన్నారుల మరణం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నాలుగు మందులు (Promethazine Oral Solution, Kofexmalin Baby Cough Syrup, Makoff Baby Cough Syrup, Magrip N Cold Syrup) హరియాణాలో తయారవుతున్నాయని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. వాటి భద్రత, నాణ్యతకు సంబంధించి ఆ కంపెనీ ఇప్పటి వరకు డబ్ల్యూహెచ్‌ఓకు ఎలాంటి హామీ ఇవ్వలేదని తెలిపింది. ఈ మందులను ప్రస్తుతానికి గాంబియాలోనే గుర్తించామని, ఇతర దేశాలకు కూడా వీటి సరఫరా జరిగి ఉండొచ్చని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. మరింత నష్టం జరగకముందే వెంటనే అన్ని దేశాలూ ఆ ఉత్పత్తులు ప్రజల్లో పంపిణీ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మందుల కారణంగా సెప్టెంబర్‌లో చిన్నారుల మరణాలు సంభవించినట్లు డబ్ల్యూహెచ్‌ఓ తెలిపింది.

# మాపై బీఆర్ఎస్ ప్రభావం ఏం ఉండదు

## మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం: అమరావతి రైతుల పాదయాత్రపై మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ముసుగులో టీడీపీ,రియల్ ఎస్టేట్ దోపిడీదారులు చేస్తుందే అమరావతి పాదయాత్ర అని మండిపడ్డారు.ఏం ఉద్ధరించడానికి పాదయాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. వారికి తాము ఎందుకు సహకరించాలని నిలదీశారు. అమరావతి భూముల్ని టీడీపీ నాయకులు దోచుకున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులు ఎంత దోచుకున్నారో శాసనసభ సాక్షిగా వెల్లడించినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై టీడీపీతో చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. 'టీఆర్ఎస్.. బీఆర్ఎస్ పార్టీగా మార్చుకోవడం వాళ్ల ఇష్టం. ఏపీలో ఉన్న అనేక పార్టీల్లో బీఆర్ఎస్ ఒకటి. ఎంతమంది పోటీలో ఉంటే అంత మంచిది. బీఆర్ఎస్ ప్రభావం మాపై ఏం ఉండదు.' అని బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు.

# సీఐడీ పోలీసులు నా కుమార్తెను బెదిరించి.. డ్రైవర్‌ను కొట్టారు : చింతకాయల విజయ్

అమరావతి: ఏపీ సీఐడీ అధికారులు ఇచ్చిన 41ఏ నోటీసుపై చింతకాయల విజయ్ సీఐడీకి లేఖ రాశారు. ఈ లేఖను అందించేందుకు సీఐడీ కార్యాలయానికి వెళ్లిన విజయ్ తరపు న్యాయవాదులు దాదాపు 4గంటల పాటు కార్యాలయంలోనే వేచి ఉన్నారు. అయినా అధికారులు లేఖ తీసుకోకపోవడంతో తప్పాల్‌లో ఇచ్చి వెళ్లారు. విజయ్‌కు ఏపీ సీఐడీ ఇచ్చిన 41ఏ నోటీసులు చెల్లవని ఈ సందర్భంగా న్యాయవాదులు స్పష్టం చేశారు. ఆ నోటీసులో ఎలాంటి వివరాలు లేవని పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీ, క్రిమినల్ కేసుల వివరాలు తెలపాలని విజయ్ లేఖలో కోరారు. తన నివాసంలోకి అక్రమంగా సీఐడీ పోలీసులు చొరబడ్డారని ఆరోపించారు. తన కుమార్తెను బెదిరించారని, డ్రైవర్‌ను కొట్టారని, తన పిల్లల్ని సంరంక్షించే వారిపట్ల దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయ్‌కు కానీ, అతని కుటుంబ సభ్యులకు కానీ 41ఏ నోటీసులు ఇవ్వాలని.. ఇంట్లో పని మనుషులకు నోటీసు అందజేస్తే అది చెల్లదని ఆయన తరపు న్యాయవాది కోటేశ్వరరావు తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలేవీ నోటీసులో పొందుపర్చలేదని, కేవలం విజయ్.. అతని కుటుంబ సభ్యులను భయపెట్టేందుకే నోటీసులు ఇచ్చినట్టు కనిపిస్తోందన్నారు. విజయ్ తరఫున న్యాయవాదులగా తాము సీఐడీ కార్యాలయానికి వెళితే పోలీసులు పట్టించుకోలేదన్నారు. నాలుగు గంటల పాటు కార్యాలయంలోనే వేచి చూసినా అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని, చేసేది లేక విజయ్ రాసిన లేఖను సీఐడీ కార్యాలయంలోని తప్పాల్‌లో ఇచ్చి వెనుదిరిగామన్నారు.

# ఏయూను సందర్శించిన టోగో దేశ విద్యాశాఖ మంత్రి

## ఏయూతో సంయుక్త భాగస్వామ్యం దిశగా చర్చలు



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఆఫ్రికా ఖండంలోని టోగో దేశ విద్య, పరిశోధన శాఖ మంత్రి డాక్టర్ వటేబా సందర్శించారు. ముందుగా ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్, ఫార్మశీ కళాశాల తదితర విభాగాలను సందర్శించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విద్య, పరిశోధన సంబంధ భాగస్వామ్యం దిశగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టోగో దేశ విద్య శాఖ మంత్రి డాక్టర్ వటేబా మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయంతో త్వరలో అవగాహన ఒప్పందం చేసుకుంటామన్నారు. సైన్స్, ఇంజనీరింగ్, స్పేస్ రీసెర్చ్, అగ్రికల్చర్, ఎన్విరాన్‌మెంట్ తదితర రంగాలలో కలసి పనిచేస్తామన్నారు. రెండు దేశాల విశ్వవిద్యాలయాల మధ్య జ్ఞానాన్ని పరస్పరం మార్పుచేసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా టోగో దేశం నుంచి భారత్‌కు వచ్చే విద్యార్థుల సంఖ్యను, ప్రధానంగా ఏయూకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంపుదల చేస్తామన్నారు. భారత్ మంచి సహృదయత కలిగిన దేశమని, తమ దేశంతో మంచి సత్సంబంధాలు ఉన్నాయన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మెషీన్ లెర్నింగ్, ఐఓటి, టెక్ సంబంధిత రంగాలలో కలసి పనిచేస్తామన్నారు. ఎంటర్‌ప్యూనర్ రంగంలో వారికి అవసరమైన సహకారాన్ని ఏయూ అందిస్తుందన్నారు. అంతర్జాతీయంగా విద్య, వైద్య, పర్యావరణ, ఇంధన సంబంధ అంశాలపై కలసి పనిచేస్తామన్నారు. వైద్యరంగంలో నిపుణులైన డాక్టర్ వటేబాను ఏయూ హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో గౌరవ ఆచార్యునిగా నియమించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులను పరస్పరం మార్పిడి చేసుకోవడంపై చర్చించామన్నారు.

వీటిపై త్వరలో ఒక ఎంఓయూ చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, టోగో దేశ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున డాక్టర్ వటేబాను సత్కరించారు.



# కాణిపాకం అభిషేకం టికెట్ ధరలపై దేవాదాయ శాఖ వివరణ

చిత్తూరు : కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి పంచామృత అభిషేకం టికెట్ల ధరలపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ స్పందించింది. రూ. 700 ఉన్న టికెట్ రూ. 5000కు పెంచేశారని వార్తలు రావడంతో అభిషేకం టికెట్ ధర పెరగలేదని వివరణ ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న రూ.700 ధర యథాతథంగా కొనసాగనున్నట్లు తెలిపింది. ఆలయ అధికారుల అవగాహన రాహిత్యం వల్లే అభిప్రాయ సేకరణ పత్రము విడుదల చేసినట్లు పేర్కొంది. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని దేవాదాయ కమిషనర్ వెల్లడించారు.



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com